# ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన సదస్సు



**మంగపేట, జూన్ 10(నవభూమి):** ఏటూరునాగారం మండలం శంకర్రాజు పల్లి లో ఉద్యానవన పంటలపై రైతులకు అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ శాఖ జిల్లా అధికారి డి సంజీవరావు మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో ఉద్యానవన పంటల సాగు అంతర పంటలు మరియు మిశ్రమ పంటల సాగు ఆవశ్యకతను వివరించారు అలాగే ఆయిల్ ఫామ్ తోటలకు రాయితీ వివరాలు, ఓడు పట్టాలు కలిగిన ఎస్టీ రైతులకు ఇందిరా సౌర గిరి జలవికాసం పథకాల రాయితీల గురించి వివరించారు. ఆయిల్ ఫామ్ ఎకరానికి రాయితీ మొక్కలపై 11,600 రూపాయలు, అంతర పంటల యజమాన్యంపై 16,800 రూపాయలు, నాలుగు సంవత్సరాలకు మరియు బిందు సేద్య పరికరాలపై 22,518 రూపాయలు మొత్తంగా ఎకరానికి 50,918 రూపాయలను ఈ ప్రభుత్వం రాయితిని అందిస్తుందని తెలిపారు. డ్రిప్ పై రాయితీ ఎస్సీ ఎస్టీలకు 100 శాతం, చిన్న సన్నకారు రైతులకు 90 శాతం ఇతర రైతులకు 80 శాతం ఉందని సంజీవరావు తెలిపారు. సమగ్ర ఉద్యానవన పంటల అభివృద్ధి పథకంలో మామిడి, అరటి, బొప్పాయి, జామ, డ్రాగన్ ఫ్రూట్ పంటలపై 50 శాతం సబ్సిడీ ఉంటుందని అన్నారు. అలాగే పందిళ్ళ పై తీగజాతి కూరగాయలను సాగు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏటూరునాగారం డివిజన్ ఉద్యానవన అధికారి లావణ్య, ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి దుగ్గి అఖిల్, ఫినోలెక్స్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి రోహిత్, రైతులు విజయ్ కుమార్ ప్రవీణ్ కుమార్, జాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ నగర్ మినిస్టేడియంలో వాలీబాల్ అకాడమి



**సిరిసిల్ల జూన్ 10 నవభూమి బ్యూరో:** తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు 2025- 26 విద్యా సంవత్సరానికి ఈరోజు రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో , సిరిసిల్ల మరియు సరూర్నగర్ వాలీబాల్ అకాడమీలలో ఉన్నటువంటి ఖాళీలను భర్తీ చేయుటకు,వాలీబాల్ అకాడమీ ఎంపికలు రాజన్న సిరిసిల్ల డివైఎస్ఓ ఏ రాందాసు గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి ఎంపికలకు సరూర్నగర్ డివైఎస్ఓ వెంకటేశ్వరరావు గారు, మరియు తెలంగాణ వాలీబాల్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీకృష్ణ ప్రసాద్,వాలీబాల్ అకాడమీ కోచ్ రమాదేవి, వీరారెడ్డి గారు మరియు రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అకాడమీ కోచ్ సంపత్ మరియు ఉమ్మడి జిల్లా సెక్రెటరీ గిన్నె లక్ష్మణ్ గారు అలాగే రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ కుమార్ గారు కూడ ఈ సెలక్షన్లలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది ఇందులో దాదాపు బాల బాలికలు అందరూ 115 మంది వరకు తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది.

## కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**(నవభూమి ప్రతినిధి) మోమిన్పేట్ :** ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి ఆసరాగా ఉంటుందని గ్రామ యువకులు తల కొంత ఆర్థిక సహాయాన్ని సేకరించి వారి కుటుంబానికి పెద్దల సమక్షంలో అందించడం జరిగిందని అన్నారు మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎంకేపల్లి గ్రామానికి చెందిన కోన మొగులయ్య కుటుంబానికి 37, 700 రూపాయలను గ్రామములో సేకరించి వారి కుటుంబానికి అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల అనారోగ్యముతో బాధపడుతూ మృతి చెందిన మొగులయ్య గ్రామంలో పంచాయతీ లో ట్రాక్టర్ డ్రైవర్ విధులు నిర్వహించిన మొగులయ్య గ్రామంలో ప్రతి ఇంటినుంచి చెత్త సేకరించడం జరిగింది అని ఏదో ఒకవిధంగా గ్రామంలోని ప్రజలందరికీ ఉపయోగ పడిన మొగులయ్య అనారోగ్యానికి గురి అయి మరణించడం బాధాకరం అని ఆయనకు భార్య ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు అని వారికి ఏ కష్టం వచ్చిన అందరం సహకరిస్తామని అన్నారు ఈ కార్య క్రమంలో పెంటయ్య రామయ్య కె మనెయ్య ఎల్లయ్య మల్లయ్య నర్సింలు సురేందర్ వినోద్ నర్సింలు శ్రీనివాస్ అనిల్ కిష్టయ్య దుర్గయ్య రవికుమార్ గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు .

## ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ దాడులు



**మంగపేట,జూన్ 10(నవభూమి):** మంగపేట మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు దుకాణాల్లో విత్తన ఎరువుల బిల్లులు స్టాక్ రిజిస్టర్లు నోటీస్ బోర్డులు తదితర అంశాలపై తనిఖీలు చేపట్టారు. ఆయ దుకాణాల్లో విరుల కంపెనీల తయారీ లైసెన్సులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం విత్తనాలను ఎమ్మార్పీ ధరలకు విక్రయించాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే విత్తన యాక్ట్ ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.అయన వెంట మండల వ్యవసాయ అధికారి చేరాలు, మంగపేట సబ్ ఇన్స్పెక్టర్ సూరి, సెకండ్ ఎస్ఐ శ్రీకాంత్ టాస్క్ ఫోర్స్ అధికారులు ఉన్నారు.

## కార్మికులకు రక్షణపై అవగాహహన సదస్సు

**రామకృష్ణాపూర్-నవభూమి :** ఆర్ కె సిహెచ్ పి గని పై మంగళవారం డీజీఎం బీబీ ఝా ఆధ్వర్యంలో కార్మికులకు ప్రమాద రహిత పై అవగాహన సదస్సు ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జీఎం దేవేందర్ పాల్గొని మాట్లాడారు.కార్మికులు ఇంటి నుండి బయలుదేరే సమయంలో రక్షణ తో హెల్మెట్ ధరించి డ్యూటీకి రావాలని తెలిపారు. డ్యూటీలో ఎల్లపుడూ రక్షణ పరికరాలు ధరించి పిపిఈ లో పొందుపరిచిన రక్షణ సూత్రాలను అనుసరించి పని చేయాలని కోరారు. ప్రతి పనిలో నిబద్ధత కలిగి ఉండాలని ఆరోగ్యం పై దృష్టిపెట్టలన్నారు. ప్రతికార్మికుడు ఆరోగ్య సింగరేణియునిగా ఉండాలని,సింగరేణి యాజమాన్యం సేఫ్టీ కోసం అన్ని సమకూర్చుతుందన్నారు.సింగరేణి అభివృద్ధిలో అందరూ తప్పకుండా పాలుపంచుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీపీఏరీజినల్ సేఫ్టీ జీఎం రఘుకుమార్, ఏరియా సేఫ్టీ రవీందర్,ఏజిఎం వెంకటరమణ,ఏఐటీయూసీ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ అక్బర్ ఆలీ, వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, పిట్ సెక్రటరీ హరి రామకృష్ణ,ఇంజనీర్ జాకీర్ హుస్సేన్,కార్మికులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకకొరత

◆ పెరిగిన ఇసుక ధరలు ట్రాక్టర్ ఇసుక అమ్ముతున్న అక్రమ దారులు



**సిరిసిల్ల జూన్ 10 నవభూమి బ్యూరో :** మూడు వేల రూపాయల. నుండి నాలుగు వేల రూపాయలుటా క్టర్ ఇసుక అమ్ముతున్న ఇసుక అక్రమ దారులు ఆగిపోతున్న నిర్మాణాలు వారానికి మూడు రోజులు ప్రభుత్వం ఇసిక సప్లై చేయాలి.ఇసుక అక్రమ దారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.ము శం రమేష్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఈరోజు అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ము శం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్న వాళ్లకు ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణానికి అందిస్తుంది సిరిసిల్ల పట్టణంలో 700 పై చిలుకు ఇల్లు మంజూరు చేయడం జరిగింది.ఒకేసారి అందరూ నిర్మాణం ప్రారంభించడం వలన ఇసుక కొరత తీవ్రంగా తీవ్రంగా నెలకొన్నది.ఫలితంగా నిర్మాణాలు ఆగిపోయాయి ఇసుక డిమాండ్ ను ఆసరా చేసుకొని కొంతమంది అక్రమంగా ఇసుక రవాణా చేసి వాళ్ళు ఇసుక ధర పెంచి 1500 ట్రాక్టర్ ఉన్న రేటును మూడు వేల నుండి 4 వేలకు టా క్టర్ .ఇసుక అమ్ముతున్నారు. గత 15 రోజులు నుండి ప్రభుత్వం ఇసుక సప్లై కి చేయకపోవడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడింది .ప్రభుత్వం వెంటనే స్పందించి ఇసుక కొరత లేకుండా వారానికి మూడు రోజులు ఇసుక పంపిణీ చేస్తేనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి అవుతుంది.వర్షాలు బాగా పడి మానేరు వాగు ప్రయాహిస్తే మానేరు నుండి ఇసుక తీయడం నిలిచిపోతుంది.ఫలితంగా ప్రభుత్వం దసరా వరకు పూర్తి చేయాలనుకున్న నిర్మాణాలు పూర్తి కాకుండా ఆగిపోతాయి .ఇల్లు కూలగొట్టుకొని నిర్మాణం చేసుకుంటున్నాం వారికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది.సిరిసిల్ల ప్రజలకు తలాపున. మానేరులో ఇసుక ఉన్నా కూడా వేల రూపాయలు ఖర్చుపెట్టి కొనుక్కోవలసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొన్నది .ఇసుక అక్రమ దారులు మానేరు నుంచి కోట్లాది రూపాయల ఇసుకను దొంగతనం చేసి ఇతర ప్రాంతాలకు అమ్ముతుంటే. అధికారులు చూసి చూడనట్టు వివరిస్తారు.స్థానికులు నిర్మాణాలు చేసుకోవడానికి కావాలంటే అనేక ఆంక్షలు ప్రభుత్వం విధిస్తుంది.ఇప్పటికైనా ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాలో నిర్మించు కుంటున్న వారి నిర్మాణాలకు ఉచితంగా ఇసుక సప్లై చేయాలి.మానేరు నది నుండి ఇతర ప్రాంతాలకు ఇసుకను. అక్రమంగా తరలించకుండా అక్రమ దారులపై పీడీ యాక్ట్ కేసు లు నమోదు చేయాలి.టా క్టర్ ఇసుక ధర 1500 మించకుండా ప్రభుత్వం ధరలను నియంత్రించాలనీ. అన్నారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు.సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు కోడం రమణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సూరం పద్మ. మల్లారం ప్రశాంత్ మిట్టపల్లి రాజమల్లు గార్లు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



**సిరిసిల్ల జూన్ 10నవభూమి బ్యూరో :** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు జూన్ 10న , వీర్నపల్లి మండలంలో ' , వీర్నపల్లి గ్రామం రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమంను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని , అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గి%శీ%చవచ్చు అని సూచించారు. అ%శీ%తేకాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం మరియు జీవ ఎరవుల పై అవగాహన కల్పించారు.అలాగే పంట మార్పిడి అవశ్యకత మరియు పచ్చిరొట్టెల ఎరవు లాభాల గురించి తెలపడం జరిగింది. వాటితో పాటు పామాయిల్ సాగు వలన కలిగే లాభాలను గురించి తెలపడం జరిగింది. పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట భీమా పొందే విధీ విధానాలను మరియు రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం యొక్క ఆవశ్యకతను విపులంగా వివరించారు. సుస్థిరమైన వ్యవసాయంలో పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యతను, సాగునీటి యాజమాన్యంనిర్వహణపై సమాచారాన్ని వివరించారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో మరియు అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.అనంతరం శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. కె. కనక దుర్గ మరియు కె. భవ్యశ్రీ., య%శీ%.ఏ.ఓ. కొత్తపల్లి జయ, ఏ.ఈ.వో. నేరెళ్ళ దీపిక, ఏ.ఈ.వో. టి.వి.రామరావు, విద్యార్థులు, ఆర్. ఆశిష్ మరియు బి. సుచిత్ర, రైతులు, మరియు మహిళా రైతులు పాల్గొన్నారు.

### పిల్లల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన

# అంగన్వాడిలను బలోపేతం చేయాలి

మాజీ కౌన్సిలర్ నర్సిరెడ్డి





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 10:-** మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రేఖల మమత ఆద్వరంలో మేరకు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం ప్రాజెక్టు పరిధిలోని ఈదులగూడెం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులను చేర్పించాలని అంగన్వాడీల్లో అందించే ప్రతి సేవను సద్వినియోగం చేసుకోవాలని వివరించారు అనంతరం సెక్టర్ సూపర్వైజర్ నాగమణి మాట్లాడుతూ పిల్లల యొక్క మేథో వికాసం 0-5 సంవత్సరాల వయసులోనే 95 శాతం డెవలప్మెంట్ జరుగుతుందని ఆ సమయంలో పిల్లల మెదడుకు క్షమత కలగకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రైవేటుకు ధీటుగా ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ మెటీరియల్ సప్లై చేయడం జరిగిందని మెటీరియల్ తో అంగన్వాడీ టీచర్ పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా పిల్లల మానసిక ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందన్నారు. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రాలలో ప్రతిరోజు ఉదయం ఉడికించిన గుడ్డు మధ్యాహ్నం ఆకుకూరలతో లేదా కూరగాయలతో కూడిన పప్పు వండి భోజనం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే సాయంత్రం స్నాక్స్ మురుకులు అందించడం జరుగుతుందని దీంతో పిల్లల ఆరోగ్య పోషణ స్థితి ఎంతో మెరుగుపడుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లల ఆలనా పాలన అమ్మను మరిపించేలా అంగన్వాడీ టీచర్, హెల్పర్ చూసుకుంటారన్నారు. పిల్లల మేధో వికాసానికి, సాంఘిక అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేపిస్తూ ప్రతి నెల పిల్లల పోషణ స్థితిని అంచనా వేస్తూ వారి ఆరోగ్య స్థితి మెరుగు పడేలా పోషకాహారం అందిస్తారన్నారు. తల్లిదండ్రులు సేవలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతి పిల్లవాడిని అంగన్వాడీలలో చేర్పించి అంగన్వాడీలను బలోపేతం చేయాలన్నారు. తదుపరి అంగన్వాడి బాట ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ లాలునాయక్, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఎఎల్ఎంఎస్సి సభ్యులు కిశోర బాలికలు అంగన్వాడీ టీచర్స్ బొందు పార్వతి సి హెచ్.రామానుజమ్మ, హెల్పర్స్, గ్రామస్తులు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కడు పేదను ఇందిరమ్మ ఇల్లు ఇవ్వండి

◆ సబ్ కలెక్టర్ అమిత్‌కు విన్నవించుకున్న మహిళ

**మిర్యాలగూడ నవభూమి జూన్ 10:-** మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో హరిజనవాడ దొమ్మరి బజారులో అన్నపూరి జయమ్మకు ఇందిరమ్మ ఇండ్లు లిస్టులో ఆమె పేరు రానందున మంగళవారం సబ్ కలెక్టర్ ఎం నారాయణ అమిత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్నపూరి జయమ్మ కు ఇందిరమ్మ ఇల్లు రాకపోవడం చాలా విచారంగా ఉందని వారన్నారు అన్న పూరి జయమ్మ ఎస్సీ దొమ్మరి కులం ఆమె భర్త గత 17 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగినది అప్పటికి జేయముకు ఇద్దరు పిల్లలు జన్మించినారు ఆ ఇద్దరు పిల్లల్ని చదివించుకుంటూ పాత ఇనుము షాపులో పాత.సామాన్లు వేరువేతకు రోజువారి కూలికిపోయి పిల్లలని చదివించుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నది పోయిన సంవత్సరం వచ్చిన తుఫాన్ లో ఆమె ఉన్న రేకుల కప్పు కూలిపోయి ఉన్నది అప్పటినుండి ఆమె పక్కన కప్పు ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తున్నది ప్రజా పరిపాలనలో ఆమెకు ఇందిరమ్మ ఇల్లు కావాలని 6 గ్యారంటీల్లో భాగంగా ఆమె దరఖాస్తు చేసుకున్నది దరఖాస్తు చేసిన రిసిప్ట్ కూడా ఇచ్చారు. కానీ యాద్గారిపల్లి గ్రామానికి అధికారులు వచ్చి ఇంటింటి సర్వే చేసినప్పుడు ఆమె ఇంటికి పోకుండా ఆమెను సర్వే చేయకుండా లిస్టులో పేరు లేకుండా చేశారని లిస్టులో పేరు ఉన్నది లేనిది కూడా తెలవదని వారన్నారు. అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తున్నాయి నాకు రావడం లేదని తెలుసుకొని మంగళవారం సబ్ కలెక్టర్ అమిత్ ను కోరారు. జయమ్ముకు వేరే సిరాస్తులు లేవని ఆమె ఒంటరి మహిళని ఆమె కష్టంతో ఇద్దరు పిల్లలను పోషించుకుంటూ రోజువారి పని చేసుకుని జీవనం వెళ్ళ భూచ్చుతున్న అన్నపూర్ణ జయమ్మకు బెషరతుగా ఆమెకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేసినారు



## జాతీయ బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా పూరేళ్ళ నితీష్



**రామకృష్ణాపూర్-నవభూమి :** జాతీయ బీసీ విద్యార్థి సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా పట్టణానికి చెందిన పురేళ్ళ నితీష్ నియామకమయ్యారు.ఈ సం దర్భంగా మంగళవారం సంఘ కార్యాలయంలో నితీష్ కు జాతీయ బీసి సంక్షేమ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు ఊదరి చంద్రమోహన్ గౌడ్ నియామక పత్రం అందజేసారు. అనంతరం నితీష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యలపై, విద్యార్థుల అభివృద్ధికి కృషి చేస్తానని బీసీ విద్యార్థుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేసి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు.నాపై నమ్మకంతో నాకు ఈ బాధ్యత అప్పజేప్పిన జాతీయ బీసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, జాతీయ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు విక్రమ్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలకంఠేశ్వర్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పూదరి చంద్రమోహన్ గౌడ్,గౌరవ అధ్యక్షులు రాపోలు విష్ణువర్ధన్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా శ్రీశ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 10 :** భూదాన్ పోచంపల్లి మండలంలోని ఇంద్రియాల గ్రామంలోని మురికుంట తండా లో మంగళవారం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అమ్మవారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేకువ జామున అమ్మవారి కళ్యాణాన్ని పూజారులు మంత్రొచ్చారుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలోని గిరిజన మహిళలు అంతా కలిసి భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు పోతరాజుల విన్యాసాలు డప్పు వాయిద్యాల మధ్య మహిళా భక్తులు అమ్మవారికి ఆలయంలో బోనాలను సమర్పించారు అనంతరం ఈ కార్యక్రమానికి మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందాడ భూపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సందర్భంగా వీరిని ఆలయ చైర్మన్ ది రావత్ వెంకటేష్ నాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. వీరితోపాటుటిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మా మాజీ సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షుడు సామ రవీందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ బండి కృష్ణ, బత్తుల శ్రీశైలం గౌడ్,,మండల నాయకులు నోముల మాధవరెడ్డి, ధర్మకర్తల మండలి ఇస్లావత్ రాజు నాయక్, బరమావత్ శ్రీకాంత్ నాయక్, గుగులోతు మహిపాల్ నాయక్, కేశవత్ వీరయ్య నాయక్, ధరావత్ ప్రవీణ్ నాయక్, దిరావత్ పరమేష్ నాయక్, గుగులోతు దేవా నాయక్, ధరావత్ రవి నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రం మరమ్మతు పనులు వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ అమిత్**



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 10:-** భవిత కేంద్రం మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని నల్గొండ జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ ఆదేశించారు. మంగళవారం మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ ఆవరణలోనీ భవిత కేంద్రంలో జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించారు. 4 లక్షల 30 వేల రూపాయల వ్యయంతో భవిత కేంద్రంలో టాయిలెట్స్ ఫ్లోరింగ్, ప్రహరీ గోడ నిర్మాణం, డోర్లు, కిటికీలు, భవిత కేంద్రం పూర్తిగా కరెంటు పని, కలరింగ్, తదితర పనులు చురుకుగా సాగుతున్నాయి. పనులను సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించి ఈనెల 15లోగా పూర్తి చేయాలని కోరారు. భవిత కేంద్రం ప్రహరీ లోపల పూర్తిగా ఎర్రమట్టితో చదును చేయాలన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఎం.శేషగిరి శర్మ, ఎంఈఓ ఎల్.బాలునాయక్, ఏఈ జగన్ తదితరున్నారు.

## రంగవరం గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులు అందజేసిన కాంగ్రెస్ నాయకులు బిచ్చన్న సాగర్



**వీపనగండ్ల జూన్ 11 నవభూమి :** వీపనగండ్ల మండల రంగవరం గ్రామంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రమంత్రి జూపల్లి సహాయ సహకారాలతో పలు కుటుంబాలకు సీఎం సహాయ నిధి, అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన కుటుంబానికి చెక్కులను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బిచ్చన్న సాగర్, ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిచ్చన్న సాగర్ మాట్లాడుతూ,,, మంత్రి జూపల్లి చొరవతో గ్రామంలో అనేకమందికి సీఎం సహాయ నిధి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అందజేశామని అన్నారు. అలాగే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ అందే విధంగా చొరవ తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మీనిగా స్వామి, శ్రీనివాస్ రెడ్డి, నరసింహ, చిట్టెమ్మ, గ్రామ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
7 | హైదరాబాద్
బుధవారం
11,జూన్,2025

# ఆసుపత్రి సేవలపై నమ్మకం కల్పించలేకపోతున్న యాజమాన్యం -సీఐటీయూ



**రామకృష్ణాపూర్-నవభూమి** :సింగరేణి ఆసుపత్రి సేవలపై కార్మికులకు సింగరేణి యాజమాన్యం నమ్మకం కల్పించలేకపోతున్నారని సీఐటీయూ యూనియన్ నాయకులు విమర్శించారు. మంగళవారం స్థానిక ఏరియా ఆసుపత్రిని సీఐటీయూ నాయకులు సందర్శించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం దృష్ట్యా డిస్పెన్సరీ ఏరియా ఆసుపత్రులను నిర్మించిన యాజమాన్యం సరైన డాక్టర్లను,మందులను అందుబాటులో ఉంచకపోవడంతో కార్మికులు సింగరేణి ఆసుపత్రులపట్ల నమ్మకం కోల్పోతున్నారని విమర్శించారు.కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని చెబుతున్నప్పటికీ అందుబాటులోకి రావడంలేదని మండిపడ్డారు.ఆసుపత్రులలో గర్భిణీ స్త్రీల కొరకు స్కానింగ్ మిషన్లు అందుబాటులో లేవని,యాజమాన్యం ఏర్పాటుచేసిన సిటి స్కానింగ్ మిషన్ పని చేయకపోయినా పట్టించుకోవడంలేదని విమర్శించారు. గెలిచిన సంఘం యాజమాన్యంను ప్రశ్నించకపోవడం వలన కార్మిక సంక్షేమం కుంటుపడుతున్నదని అన్నారు. స్ట్రక్చరల్ సమావేశాలలో మాట్లాడుతున్నామని చెబుతున్న నాయకులు సమస్యలు ఎందుకు పరిష్కారం కావడం లేదో కార్మికులకు చెప్పాలని ప్రశ్నించారు. కార్పొరేట్ ఆసుపత్రులవలే పిఆర్ఓ లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట్ స్వామి,కోశాధికారి వడ్లకొండ ఐలయ్య,ఉపాధ్యక్షులు అలవాల సంజీవ్, ఆర్గనైజర్ లింగాల రమేష్, సివిల్ ఫిట్ సెక్రటరీ రాజ్ కుమార్, కాసిపేట 2 అసిస్టెంట్ పిట్ డి సురేష్,విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# పత్రిక కార్యాలయాలపై దాడి, జర్నలిస్టు కొమ్మినేని అరెస్టుకు నిరసన తెలిపిన జర్నలిస్టులు





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 10:-** సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావు అరెస్టు, ఆంధ్రప్రదేశ్లో సాక్షి కార్యాలయాలపై దాడికి నిరసనగా మంగళవారం మిర్యాలగూడలో సబ్ కలెక్టరేట్ ముందు మంగళవారం మిర్యాలగూడ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు. అనంతరం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు మాట్లాడుతూ ఏపీ ప్రభుత్వం కక్షపూరిత విధానాలను అవలంబిస్తూ సాక్షి జర్నలిస్టులపై అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. సాక్షి కార్యాలయాలపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు పత్రిక మీడియా స్వేచ్ఛను హరిస్తూ జర్నలిస్టుల హక్కులను కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ కుట్రలో భాగంగానే కొమ్మినేనినీ అరెస్టు చేయడం జరిగిందన్నారు. సాక్షి కార్యాలయంపై దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మరోసారీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ను కోరారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు ఖాజా హామీదుద్దీన్. మహ్మద్ అస్లాం. అయ్యుబ్, జంగా లక్ష్మన్ యాదవ్, సునీల్, రామకృష్ణ. హరీష్, వస్కుల రవి. నల్లగం తుల నాగభూషణం. శివకృష్ణ. ఖాజా నాజీముద్దీన్. కాతోజు నాగాచారి. రాచకొండ రమేష్. కందుల రాం ప్రసాద్, బాలాజీ రావు పాల్గొన్నారు.

# కిశోర బాలికల, వృద్ధులు, దివ్యాంగుల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు

### డిఆర్డిఓ శేఖర్ రెడ్డి





**మిర్యాలగూడ నవభూమి, జూన్ 10:-** జిల్లాలో కిశోర బాలికల, వృద్ధులు, దివ్యాంగుల మరో మూడు రకాల స్వయం సహాయక సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని నల్లగొండ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డిఆర్డిఓ)ఎడవెల్లి శేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సేర్ప్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ కిశోర బాలికలు, 60ఏళ్లు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. కొత్తగా 36 పరస్పర సహకార సంఘాల ఏర్పాటు చేశామని వారికి జిల్లాలో 3 టీంలు శిక్షణ ఇస్తున్నారన్నారు. ఈ ఏడాది బ్యాంకు లింకేజ్ రుణాలు సుమారు రూ.1090కోట్లు, డీఆర్డీఓ నుండి రూ.144కోట్లు ఇవ్వనున్నట్టు తెలిపారు. గత ఏడాది రూ.1200 కోట్లు బ్యాంకు లింకేజ్ రుణాలు ఇచ్చామని వాటిలో68 శాతం వసూలు చేశామని, 32 శాతం వసూలుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పాత ఋణాలు చెల్లిస్తే కొత్త రుణాలు పొందే అవకాశం ఉంటుందని అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు. పరస్పర సహకార సంఘాల నూతన సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రుణాలు తీసుకుని సకాలంలో చెల్లించి ఆర్థిక సాధికారత సాధించాలని కోరారు. సంఘాలను బలోపేతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో ఏపిఎంలు జి.కృష్ణమూర్తి, డి.ఝాన్సీ, ఎస్ హైమావతి, ఎన్.వినీల, జి.నాగేంద్రమ్మ, పి.రాణి, శైలజ, సాయిదమ్మ, తిరుమల, సుమతీలున్నారు.

# పాఠశాలలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న మండల విద్యాధికారి నరసింహ

**వీపనగండ్ల, జూన్ 11నవభూమి :**వీపనగండ్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కావెంజర్లకు పాఠశాలలో పరిశుభ్రత గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మండల విద్యాధికారి నరసింహ మాట్లాడుతూ,,, విద్యార్థుల ఉపాధ్యాయుల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని స్కావెంజర్లు పాఠశాల తరగతి గదులతో పాటు పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. పాఠశాలలో పరిశుభ్రత అవగాహన గురించి ఆర్ పి గా వ్యవహరిస్తున్న రఘు స్కావెంజర్లకు పరిశుభ్రత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. రఘు మాట్లాడుతూ,, శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విధంగా పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని, విద్యార్థులు ఉపయోగించి టాయిలెట్లను పరిశుభ్రంగా ఉంచి విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ పి వెంకటేష్, వివిధ పాఠశాల స్కావెంజర్లు తదితరులు అమ్మగారు పాల్గొన్నారు.



# మేము సైతం “నీలం” కోసం

◆6జిల్లాల నుంచి భారీగా తరలిన అభిమానులు ◆తెలంగాణ ఎన్ఎంఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధుల

### ఆత్మీయ పరిచయ సమావేశం




**షాద్నగర్ నవభూమి ప్రతినిధి** :బహుజనుల కోసం మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ చేస్తున్న సేవలు వెలకట్టలేనివని అలాంటి నాయకుడి బాటలోనే మేము సైతం పయనిస్తు ఆయన చేస్తున్న సేవ కార్యక్రమాలను, కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రతి గ్రామానికి చేరవేస్తామని ఎన్.ఎం.ఆర్ యువసేన సోషల్ మీడియా ప్రతినిధులు స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని ఆరు జిల్లాలు మహబూబ్ నగర్,కరీంనగర్,రాజన్న సిరిసిల్ల,రంగారెడ్డి ,మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు చెందిన నీలం మధు సోషల్ మీడియా ప్రతినిధులు, అభిమానులు చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి నీలంతో ఆత్మీయంగా సమావేశం అయ్యారు. బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలని గొంతెత్తి ముందు నిలిచిన నీలం మధు సేవలను విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. నీలంకు, కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా సోషల్ మీడియా లో ప్రచారం చేయడంతో పాటు ఆయన బహుజనుల అభ్యున్నతి కోసం చేస్తున్న సేవలను ప్రజా క్షేత్రంలో తీసుకుని వెళ్లేలా కృషి చేస్తామని తెలిపారు. అందుకోసం ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ కమిటీలను వేస్తూ ఎన్ ఎం ఆర్ యువసేన ను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నీలం మాట్లాడుతూ ఎన్ ఎం ఆర్ యువసేన తరపున ప్రజలకు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తూనే బహుజనుల ఐక్యత కు కృషి చేయాలని పిలుపునిచ్చారు, ఆ తర్వాత ఆరు జిల్లాలకు సంబంధించిన సోషల్ మీడియా ప్రతినిధులను నీలం అభినందించి వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రంగారెడ్డి జిల్లా ఎన్ఎంఆర్ యువసేన ఇంచార్జ్ శ్రీధర్ వర్మ ముదిరాజ్ , మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ అన్ని కులాలు ఒక పెద్దన్న లాగా ఒక దిక్సూచి లాగా ఒక నికార్స్ అయినా నాయకుడిగా మనుషులంతా ఒక్కటే ప్రతి ఒక్కరికి సమన్యాయం జరగాలని కోరుకునే నాయకుడు నిరంతరం అలుపెరుగని యోధుడిగా పోరాడుతున్న ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేనున్నానని చెప్పే గొప్ప నాయకుడు నీలం మదన్న అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ కాంసెన్సీ ఇన్చార్జ్ మంగ అశోక్ ముదిరాజ్, ఫరక్ నగర్ మండలం ఇంచార్జ్ దేవునిపల్లి దేశ్ముఖ నర్సింలు , చౌదర్ గూడా మండలాధ్యక్షుడు గుర్రంపల్లి మల్లేష్ ముదిరాజ్ , ఎన్ఎంఆర్ గ్రామ అధ్యక్షుడు బైరమణి మల్లేష్, ముదిరాజ్ , జెంట్ సెక్రెటరీ గడ్డ మీద రమేష్, గౌరవ అధ్యక్షులు కొండ యాదయ్య పిట్టల అంజయ్య, శ్రీనివాస్ మూర్తి లీగల్ అడ్వైజర్ , కార్య నిర్వాహకులు గుడాల గిరిబాబు చల్ల భరత్ కంసాన్పల్లి తుపాకుల విష్ణు, సోషల్ మీడియా ఇన్చార్జ్ నారా బోయిన శ్రీనివాస్ ముదిరాజ్, మహేష్ శివ, షాబాద్ మండల్ వీర మౌని రాజు, వినోద్ కుమార్ సంజయ్ ,రాజన్న సిరిసిల్ల - బోయిని దేవరాజ్, కరీంనగర్- మహేందర్, భూపాలపల్లి-జోడు ప్రదీప్,మెదక్ - శేఖర్, మహబూబునగర్ - మేకల శివ,చొక్కల రాములు,గొడుగు శ్రీనివాస్, మహేష్, శేఖర్, రంజిత్, శివ,భిక్షపతి,ఆరు జిల్లాలకు చెందిన ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు , సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యుడు భూంరెడ్డి ఇకలేరు



**కరీంనగర్-నవభూమి:** : కరీంనగర్కు చెందిన ప్రముఖ, సీనియర్ వైద్యుడు, భీష్మ పితామహ వొంటేరి భూంరెడ్డి(91) సోమవారం కన్నుమూశారు. అస్వస్థతతో కెయిమ్స్ చల్మెడ ఆనందరావు ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్) దవాఖానలో చేరిన ఆయన, సాయంత్రం 4:30 గంటలకు తుది శ్వాస విడిచారు. ఉత్తర తెలంగాణలోనే మొట్టమొదటి జనరల్ సర్జన్గా పేరున్న ఆయన, యూరాలజీ, న్యూరో సర్జరీ కేసులకు పెట్టింది పేరుగా ప్రఖ్యాతి ఘటించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పేదలకు వైద్య సేవే ఆస్తిగా భావించి చివరి వరకు సేవలందించారు. వైద్య విద్యార్థిగా పలు గోల్డ్ మెడల్స్ అందుకున్న భూంరెడ్డి అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. ఐఎంఏ జాతీయ ఉపాధ్యక్షుడిగా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు.ఇతర దేశాల నుంచి ఎన్నో అవకాశాలొచ్చినా మాతృభూమిపై ఉన్న మమకారం.. ముఖ్యంగా పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే దృఢ సంకల్పంతో కరీంనగర్ను కేంద్రంగా చేసుకొని తొలినాళ్లలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సేవలందించారు. భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూకి సైతం సర్జరీ చేసిన ఘనత పొందారు. కరీంనగర్లో లయన్స్ క్లబ్ రేకుర్తి కంటి దవాఖాన, శుశ్రుత క్యాన్సర్ దవాఖాన, కరీంనగర్ రెడ్-క్రాస్ సొసైటీ, ఐఎంఏ బిల్డింగ్ ట్రస్ట్, ఐఎంఏ హరితహారం వంటి వివిధ శాశ్వత ప్రాజెక్టులను ప్రారంభించడంలో కీలక పాత్ర పోషించారు. కెయిమ్స్ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. తన దగ్గరకు వచ్చే రోగులకు అన్ని రకాల వైద్య సేవలందించేవారు. భూం రెడ్డి 91ఏళ్ల వరకు కూడా ప్రజలకు సేవలందించడం గొప్ప విషయమని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో ప్రశంసించారు. ఆయన మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.పలువురు ప్రముఖుల సంతాపంభూంరెడ్డి అంత్యక్రియలు మంగళవారం ఉదయం 10.30 గంటలకు కరీంనగర్లోని సప్తగిరి కాలనీ శ్మశాన వాటికలో నిర్వహించనున్నారు. సోమవారం ఆయన నివాసంలో ఉంచిన భౌతికకాయం వద్ద వైద్యులు, ప్రజాప్రతినిధులు నివాళులర్పించారు. పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి, కెయిమ్స్ చైర్మన్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ బీఎన్ రావు, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేశ్, గౌరవ కార్యదర్శి డాక్టర్ సిరిపురం నవీన్ కుమార్, కోశాధికారి డాక్టర్ సీహెచ్ విజయ్ కుమార్, డాక్టర్ పీ కిషన్, మాజీ మేయర్ వై సునీల్రావు, సీనియర్ వైద్యులు మోహన్ రెడ్డి, అలీమ్, లక్ష్మణ్, అరుణ్ కటారి, ఎంఎస్ఎల్ స్రవంతి, స్వప్న, సునీల్ రెడ్డి, రవి, మేఘన, రాధిక, తదితరులు సంతాపం తెలిపారు.

# పంటల పెట్టుబడి ఈసారైనా అందేనా?



**ఖమ్మం-నవభూమి:**ఈ క్రమంలో ఇటీవల ముగిసిన యాసంగిలో నాలుగెకరాల్లోపు విస్తీర్ణమున్న రైతులకు కొద్దికొద్ది మొత్తాల్లో జమ చేస్తూ ఐదారు నెలలు గడిపింది. ఖమ్మం జిల్లాలో ఇంకా 62,561 మంది రైతులకు రూ.179 కోట్లను పెండింగ్లో పెట్టింది. ఇక తాజాగా మొదలైన వానకాలం సీజన్కైనా సీజన్కు ముందుగా సాయాన్ని జమ చేస్తుందేమోనని ఎదురుచూస్తున్న రైతులకు మంత్రి తుమ్మల నిరాశను మిగిల్చారు. నాట్ల నాటికి జమ చేస్తామంటూ కుండ బద్దలు కొట్టారు. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వంపై కర్షకులు క్రమంగా నమ్మకాన్ని కోల్పోతున్నారు.రైతుబంధు కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇస్తున్న రూ.10 వేల సాయం పంటల పెట్టుబడికి సరిపోదని, తాము అధికారంలోకి వస్తే రైతుభరోసా పేరిట ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈ హామీని నమ్మిన రైతులు.. ఆ పార్టీకి అవకాశం ఇచ్చి చూశారు. కానీ ఆ నాటి నుంచి నమ్మిన రైతులను నట్టేట ముంచుతూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం.తాను హామీ ఇచ్చినట్లుగా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వకపోగా.. దానిని రూ.12 వేలకు కుదించింది. సీజన్కు రూ.6 వేలు ఇస్తామంటూ డాంబికాలు పలికింది. కానీ పట్టుమని ఒక్క సీజన్కు కూడా రైతులందరికీ ఇచ్చిన పాపానపోలేదు. చివరికి ఇటీవలి యాసంగి సాయం కూడా పూర్తిస్థాయిలో జమ చేయలేదు. 4 ఎకరాల్లోపు విస్తీర్ణమున్న రైతులకు ఈ ఏడాది జనవరి 26న యాసంగి ప్రారంభంలో మొదలు పెట్టిన యాసంగి సీజన్ సాయాన్ని ఈ ఐదారు నెలలుగా కొద్దికొద్దిగా ఇస్తూ వచ్చారు. ఈలోపు యాసంగి ముగిసింది. వానకాలం కూడా మొదలైంది. కానీ నాలుగెకరాలకు మించిన రైతులెవరికీ యాసంగి సాయం జమ కాలేదు.అన్నదాతలకు తప్పని ఎదురుచూపులు..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతి విడతలోనూ పంటల పెట్టుబడి సాయం కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు. గతంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సీజన్ ముందే జమ అయిన పెట్టుబడి సాయం.. కాంగ్రెస్ వచ్చాక సీజన్లకు సీజన్లు ఆలస్యమవుతోంది. రైతుభరోసా ఎప్పుడొస్తుందోనని కర్షకులందరూ కళ్లలో ఒత్తులేసుకొని ఎదురుచూడాల్సిన దుస్థితి దాపురించింది. ఈ క్రమంలో నిరుటి వానకాలం సీజన్ రైతుభరోసాను పూర్తిగా ఎగ్గొట్టింది. యాసంగిలో కేవలం మూడెకరాల్లోపు విస్తీర్ణమున్న రైతులకే ఇచ్చి ఫుల్స్టాప్ పెట్టింది. మిగిలిన రైతులకు మొండిచేయి చూపించింది. వారి ఆశలపై నీళ్లు జల్లింది. దీంతో కాంగ్రెస్ సర్కారుపై అన్నదాతలు నమ్మకాన్ని కోల్పోయారు.వానకాలమైనా ‘భరోసా’ దక్కేనా?ఈ వానకాలం సీజన్ ‘రైతుభరోసా’ సాయాన్ని నాట్ల సమయానికి రైతుల ఖాతాల్లో జమ చేస్తామంటూ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల ప్రకటించారు. దీంతో చిన్న, సన్నకారు రైతులందరూ వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు తెచ్చుకొని సాగు పనులు మొదలు పెట్టుకోవాల్సి వస్తోంది. దీంతో రైతుభరోసా పథకం ఉద్దేశం నీరుగారి పోతోంది. రైతుభరోసా కింద ఇచ్చే పెట్టుబడి సాయం కోసం ఖమ్మం జిల్లాలో 3,51,592 మంది రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలి యాసంగిలో కేవలం నాలుగు ఎకరాల్లోపు విస్తీర్ణమున్న రైతులకే రైతుభరోసా సాయం జమ అయినట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి.ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. ఖమ్మం జిల్లాలో 3,51,592 మంది రైతులు ఉండగా రైతుభరోసా కింద గత యాసంగిలో వారి ఖాతాల్లో రూ.438 కోట్లు జమ చేయాల్సి ఉంది. అయితే గత యాసంగిలో 2,89,031 మంది రైతులకు రూ.259 కోట్లను మాత్రమే ప్రభుత్వం జమ చేసింది. ఇంకా 62,561 మంది రైతులకు రూ.179 కోట్లను జమ చేయాల్సి ఉంది. కానీ వానకాలం సీజన్ మొదలైనా గత యాసంగి పెట్టుబడి సాయాన్ని మాత్రం పెండింగ్లో పెట్టింది. అయితే, గత యాసంగి సాయాన్ని నాలుగెకరాల్లోపు రైతులందరికీ జమ చేసినట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో వారిలో కూడా చాలా మంది రైతులకు సాయం అందనట్లు తెలుస్తోంది.కేసీఆర్ పాలనలో సంబురంగా సాగు..బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘రైతుబంధు’ పథకం కేంద్ర ప్రభుత్వంతోపాటు అనేక రాష్ట్రాలను ఆకర్షించింది. ఐక్యరాజ్య సమితి మన్ననలు కూడా పొందింది. కేసీఆర్ సీఎంగా ఉన్నన్ని రోజులు ఏటా వానకాలం, యాసంగి కలిపి రెండు సీజన్లకూ పంటల సమయానికి ముందుగానే రైతుల ఖాతాల్లో రైతుబంధు పంటల పెట్టుబడి సాయం జమ అయ్యేది. దీంతో నాడు రైతులకు పెట్టుబడి కష్టాలు తీరాయి. వడ్డీ వ్యాపారులను ఆశ్రయించే బాధలు తప్పేవి. నాడు బీఆర్ఎస్ సర్కారులో వానకాలానికి రూ.5 వేలు, యాసంగికి మరో రూ.5 వేలు కలిపి మొత్తం ఎకరానికి రూ.10 వేల చొప్పున అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అందించేవారు. దీంతో రైతులందరూ సంబురంగా సాగు పనుల్లో నిమగ్నమయ్యేవారు. దిగుబడిని గణనీయంగా పెంచేవారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఆ ప్రాభవం కనుమరుగైంది.

# ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించండి

### ఎంఈఓ రవీందర్ రెడ్డి






**మహాముత్తారం జూన్10 నవభూమి:** మహాముత్తారం మండలం యామాన్ పల్లి, నిమ్మగూడెం గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారి ఎం. రవీందర్ రెడ్డి పాఠశాలల కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను గ్రామీణ ప్రాంత విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మండల గ్రామాల ప్రజలు విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలకే పంపించి ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పి. రమేష్, జి. పాపయ్య, ఉపాధ్యాయులు ఏ. తిరుపతి, సంపత్, రవీందర్, మల్లేష్, భాగ్యలక్ష్మి, అరుణ, ప్రమోద, స్వాతి, కిరణ్ కుమార్, స్థానిక గ్రామస్తులు పంగ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఝాన్సమ్మకు ఘన స్వాగతం

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్గా నియామకానికి సంబరాలు

### పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి జూన్ 10 :**టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి నియమితులవడంపై జిల్లా వ్యాప్తంగా విజయోత్సవాలు చోటు చేసుకున్నాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తో కలిసి నెల్లుట్ల క్రాస్ వద్ద చేరుకున్న ఝాన్సమ్మకు నాయకులు, పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.వందలాది వాహనాలతో ఊరేగింపు కొనసాగగా, జనగామ నుండి పాలకుర్తి వరకు అడుగడుగున స్వాగతం పలికారు.పూల వర్షం,డీజే సప్పులతో డాన్స్ లతో కార్యకర్తలు సంబరాలను అంబరాన్నంటించారు. పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలతో ప్రాంగణం మార్మోగిపోయింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ మా అత్తమ్మ ఝాన్సి రాజేందర్ రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ పదవి కల్పించిన పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక ధన్యవాదాలు.ఝాన్సీరెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో పార్టీ మరింత బలపడుతుంది అని తెలిపారు.అదే సమయంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ నన్ను గుర్తించి ఈ పదవిని కట్టబెట్టడం ఎంతో గౌరవంగా భావిస్తున్నాను. అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పని చేస్తాను. కార్యకర్తల సమస్యలపై పూర్తి కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యువజన శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# బడి బయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

### ర్యాలీ తీస్తున్న అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

**పెన్పహాడ్ ప్రతినిధి జూన్ 10( నవభూమి) :**బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఎంపీడీవో వెంకటేశ్వరరావు ఎంఈఓ రవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ, బాల రక్ష భవన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి బయట పిల్లలందరి బడిలో చేర్పించాలని, బాల కార్మికు లేని మండలం గా తీర్చిదిద్దాలని వారన్నారు బాల రక్ష భవన్ సిబ్బంది షేక్ మీరా, శ్రీలక్ష్మి ,ఎయిడ్ సంస్థ మండల కమిటీ కోఆర్డినేటర్ ఒగ్గు సోమన్న, బాలల హక్కులు- చట్టాలపై ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన ఏజెన్సీల నిర్వాహకులకు, స్కావెంజర్లకు అవగాహన కల్పించి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్యవివాహాల నిర్మూలన, బాలల అక్రమ రవాణా నిషేధంలో అధికారులు పిల్లల తల్లిదండ్రులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భాగస్వాములై నిర్మూలించాలని కోరారు అదేవిధంగా మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో శ్రీ కనకదుర్గ బ్రిక్స్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి, ఏఎస్ఐ రాములు, పి హెచ్ ఎన్ శశిరేఖ, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, సిఆర్పిఎఫ్ డివిజన్ కన్వీనర్ గజ్జల ధర్మారెడ్డి, సీఆర్పీలు నాగు, సైదయ్య, ఆశా కార్యకర్తలు కవిత, అధికారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపాడు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సు



**పాలకవీడు,జూన్ 10 నవభూమి ప్రతినిధి:** గుండ్లపాడు గ్రామంలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించ మైనది. మొత్తం 252 దరఖాస్తులు స్వీకరించ నైనది. గౌరవ ఆర్డీవో హుజూర్నగర్ గారు సందర్శించి రైతులతో మాట్లాడి వారి సమస్యలను దరఖాస్తు రూపంలో ఇచ్చినట్లయితే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలియజేసినారు.

## ఇందిరమ్మ ఇండ్లు మాకెందుకివ్వరు?

**కరీంనగర్- నవభూమి** :నిరుపేదలమైన తమకు ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు ఇవ్వడం లేదని జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామాని చెందిన 30 మంది మహిళలు ప్రశ్నించారు. ప్రభుత్వం విడుదల చేసిన నిబంధనల మేరకు ఇళ్లు పొందేందుకు అన్ని అర్హతలున్నా, తమకు అన్యాయం చేశారని, ఇండ్లునోళ్లకే మళ్లీ ఇచ్చారని మండిపడ్డారు. అధికారులు, కాంగ్రెస్నోళ్లు కుమ్మక్కై వాళ్ల మద్దతుదారులకే కట్టబెట్టారని ధ్వజమెత్తారు. ఈ మేరకు సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. ఇందిరమ్మ ఇండ్లు ఎందుకు మంజూరు చేయడం లేదో చెప్పే వరకు కదిలేది లేదని ప్రధానం ద్వారం ఎదుట భీష్మించుకుని కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమవి రెక్కాడితే గానీ డొక్కాడని బతుకులని, తమకు గూడు లేక అద్దె ఇళ్లలో కాలం వెల్లదీస్తున్నామని వాపోయారు.తమకు ఇందిరమ్మ ఇళ్లు వస్తాయన్న ఆశతో ఉంటే, ఇందిరమ్మ కమిటీలు తమ నోట్లో మట్టికొట్టాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు కాంగ్రెస్ నాయకుల తొత్తులుగా మారారని, ముందుగా ఎంపిక చేసిన జాబితాలో తమ పేర్లు ఉన్నాయని, తాజాగా విడుదల చేసిన జాబితాలో మాత్రం చోటు దక్కలేదని కన్నీటి పర్యంతమయ్యారు. అధికారులు, కాంగ్రెస్ నేతలకు శాపనార్థాలు పెడుతూ కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట గంటకు పైగా



బైఠాయించారు. అనంతరం కలెక్టరేట్ ఆడిటోరియంలో జరుగుతున్న ప్రజావాణికి తరలివెళ్లి కలెక్టర్ ఎదుట గోడు వెల్లబోసుకున్నారు. ఈ ఆందోళనలో లక్ష్మి, ప్రియాంక, భారతి, దూడపాక వాణి, పద్మ, మంజుల, మమత, రైసున్నీసా, సుమలత పాల్గొన్నారు.

## కేసిఆర్ ఎన్నికల సభకు క్రీడా మైదానం గోడ కూల్చారు..నిర్మించడం మరిచారు

### క్రీడాకారుల ఆవేదన



**మిర్యాలగూడ నవభూమి జూన్ 10:–** కేసిఆర్ ఎన్నికల సభకు స్టేడియం గోడ కూల్చారు.... నిర్మాణం మరిచారు. మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంపులోని రాజీవ్ స్టేడియం (మైదానం) గోడ కట్టాలని క్రీడాకారుల నిరసన, మిర్యాల గూడ పట్టణంలో ఎన్ఎస్పి మైదానంలో గత ప్రభుత్వంలో గోడను కూలగొట్టి మైదానంలో అప్పటి సిఎం కెసిఆర్ ఎన్నికల సభ నిర్వహించారు. తరువాత రెండు సంవత్సరాలైనా గాని ఈ గోడ నిర్మించక పోవడంతో క్రీడాకారులు ఇబ్బంది పడుతున్నారు. క్రికెట్ ఆడే సమయంలో 4 గేట్ల నుండి వచ్చే పాదచారులు, వాహనదారులకు తగిలి ఇబ్బంది కలుగుతున్నదన్నారు. గ్రౌండ్లో మూత్ర శాలలు లేవు, కనీస వసతులు లేవనీ క్రీడాకారులు పాదచారులు వివిధ సంఘాల నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అధికారులు దృష్టి పెట్టి గోడ నిర్మించి క్రీడాకారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో బీసీ జేఏసీ కో కన్వీనర్లు చేగొండి మురళి యాదవ్, దాసరాజు జయరాజు, సీనియర్ క్రీడాకారులు అతిఫ్, ఎస్.శ్రీనివాస్, తౌఫిక్, ఆరిఫ్, నజీర్, ఇర్ఫాన్, ఉదయ్, జానీ, సర్దార్ సింగ్, సుందర్ సింగ్, భగత్ సింగ్, దుర్గాసింగ్ పాల్గొన్నారు.

## సూర్యాపేట జిల్లా మీడియా చైర్మన్గా రాంప్రసాద్ని నియమించిన శ్రీ వాసవి సేవాసమితి






**పాలకవీడు,జూన్ 10 నవభూమి ప్రతినిధి:**శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా మీడియా చైర్మన్గా నేరేడుచర్ల గ్రామానికి చెందిన రాంప్రసాద్ గారిని నియమించిన సూర్యాపేట జిల్లా శ్రీ వాసవి సేవాసమితి అధ్యక్షులు బచ్చు పురుషోత్తం గారు ఈ సందర్భంగా వారి ఆదేశాల మేరకు శ్రీ వాసవి సేవా సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పూరి సురేష్ శెట్టి గారు నియామక పత్రం పంపడం జరిగినది ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ నాకు ఈ అవకాశం కల్పించిన జాతీయ గౌరవ చైర్మన్ టీజీ వెంకటేష్ గారు వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పూరి సురేష్ శెట్టి గారికి జిల్లా అధ్యక్షులు పురుషోత్తం గారికి ధన్యవాదములు పూరి సురేష్ శెట్టి గారి సేవలు ప్రతి ఒక్కరికి మరువలేని జీవితం లాంటిది వారి సేవలను దృష్టిలో పెట్టుకొని నేను కూడా నా వంతుగా సహకరిస్తానని తెలియజేయుచున్నాను

## మధ్యాహ్న భోజన నిర్వాహకులు నాణ్యతాప్రమాణాలు పాటించాలి

### ఎంఈఓ బాలునాయక్



**మిర్యాలగూడ నవభూమి, జూన్ 10:–** మధ్యాహ్న భోజన నిర్వహణలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మండల విద్యాధికారి లావూరి బాలునాయక్ అన్నారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభం అవుతున్నందున ముందస్తుగా మండల పరిధిలోని ప్రధానోపాధ్యాయులకు మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులకు, పాఠశాలలో పనిచేసే శానిటేషన్ సిబ్బందికి ఏర్పాటుచేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బల్కాట్లాడుతూ బడిబాట ఉపాధ్యాయులు నిర్వహించి విద్యార్థుల సంఖ్య పెంచాలని, మధ్యాహ్న భోజనం ప్రభుత్వం నిర్దేశించిన పోషక పదార్థాలతో రుచికరంగా తయారుచేసి పరిశుభ్ర వాతావరణంలో విద్యార్థులకు అందించాలన్నారు. బియ్యం పప్పు దినుసులు సురక్షిత ప్రదేశాలలో నిలువ ఉంచాలని నూనె, ఇతర వంట దినుసులు తాజాగా నాణ్యంగా ఉండే విధంగా చూడాలని కోరారు. శానిటేషన్ సిబ్బంది పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆవరణలోమొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మంగ్య నాయక్, కరుణాకరరెడ్డి, ధర్మానాయక్, సిద్ధికి , ఆర్పి వేణుధర్, సిఆర్పిలు పాల్గొన్నారు.

## ప్రజాభిమానాన్ని చూరగొనాలి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



**బాలానగర్ నవభూమి ప్రతినిధి** :రాజకీయంగా ఎదగాలనుకునే నాయకులు ప్రజల అభిమానాన్ని చురగొనాలని, తమ జన్మదిన వేడుకల సందర్భంగా సమాజం కోసం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని తన పుట్టినరోజున మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వి. రమేష్ నాయక్ ను మాజీ మంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అభినందించారు. మంగళవారం బాలనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి రమేష్ నాయక్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలాయకుంట తండాలో గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పలువురు ప్రముఖులు హాజరైనారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు.

# కాంగ్రెస్‌లో కల్లోలం



**బోధన్, జూన్ 9 :** రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ జిల్లా కాంగ్రెస్లో కల్లోలం రేపింది. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గతంలో రెండుసార్లు మంత్రిగా పనిచేసిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్రెడ్డికి మంత్రివర్గం విస్తరణలో చోటు దక్కకపోవడంపై ఆగ్రహావేశాలు పెల్లుబికుతున్నాయి. కాంగ్రెస్ అధిష్టానం తీరుపై బోధన్ నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మండిపడుతున్నారు. నిరసన వ్యక్తంచేస్తూ తమ పార్టీ పదవులు, నామినేటేడ్ పోస్టులకు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. సోమవారం హైదరాబాద్కు తరలివెళ్లి రాజీనామాలను పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు సమర్పించారు. హైదరాబాద్కు పెద్ద సంఖ్యలో వెళ్లిన బోధన్ కాంగ్రెస్ నాయకులు పీసీసీ చీఫ్ మహేశ్కుమార్గౌడ్ ఇంటికి వెళ్లారు. అప్పటికే ఆయన ఢిల్లీకి బయల్దేరడంతో ఇంటివద్ద నిరసన తెలిపి రాజీనామాలను వాచ్మన్కు సమర్పించారు. పీసీసీ అధ్యక్షుడితో పాటు ఏఐసీసీ తెలంగాణ రాష్ట్రం ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ అధిష్టానం పెద్దలకు ట్విట్టర్, వాట్సాప్ల ద్వారా తమ రాజీనామాలను పంపారు. సుదర్శన్రెడ్డికి వచ్చే స్థానిక ఎన్నికల్లోపు మంత్రి పదవి ఇవ్వకపోతే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితమయ్యే ప్రమాదముందంటూ కాంగ్రెస్ అధిష్టానానికి హెచ్చరికలను బోధన్ కాంగ్రెస్ నాయకులు పంపడం చర్చనీయాంశంగా మారింది.కాంగ్రెస్కు గడ్డుకాలమే..వాస్తవానికి జిల్లా కాంగ్రెస్కు పెద్ద దిక్కుగా ఉన్న సుదర్శన్రెడ్డికి రేవంత్రెడ్డి తొలి మంత్రివర్గంలోనే స్థానం దక్కుతుందని ఆయన అభిమానులు, అనుచరులు ఆశించారు. మంత్రివర్గం విస్తరణ తర్వాత కూడా పెద్దాయనకు మంత్రి పదవి ఇదిగో వస్తుంది.. అదిగో వస్తుందంటూ ప్రచారం జరిగింది. ఒక దశలో ఆయనకు హోంశాఖ మంత్రి పోర్ట్‌పోలియో ఖాయమైనట్లు సంకేతాలూ వచ్చాయి. మంత్రి కాకపోయినప్పటికీ సీఎం రేవంత్రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అధికార యంత్రాంగం ఆయనకు ఒక మంత్రికి ఇచ్చే ప్రొటోకాల్ను అనధికారికంగా ఇస్తూ వచ్చింది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల సుదీర్ఘ నిరీక్షణ అనంతరం మంత్రివర్గం విస్తరణ జరగగా, ఈసారి మంత్రిపదవి ఖాయమని అంతా భావించారు. ఊహించనిరీతితో మంత్రివర్గం విస్తరణలో పెద్దాయనకు బెర్త్ దక్కలేదు. ఇదే కాంగ్రెస్ వర్గాల్లో ఆగ్రహావేశాలకు దారితీసింది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం సుదర్శన్రెడ్డికి ఉన్నది. కీలకమైన భారీ నీటిపారుదలశాఖ, వైద్యవిద్యాశాఖ పోర్ట్‌పోలియోలను ఆయన నిర్వహించారు.మూడుసార్లు వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. ఆ తర్వాత రెండుసార్లు ఓటమి చెందినప్పటికీ 2023లోజరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొంది నాలుగోసారి ఎమ్మెల్యే అయ్యారు. సీనియర్ నేతగా ఉన్న తమ నేత సుదర్శన్రెడ్డికి మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్నాయని, అటువంటి నేతకు మంత్రివర్గంలో అవకాశం కల్పించకపోవడం శోచనీయమని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.నిన్నమొన్న కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇచ్చారంటూ విమర్శలు చేస్తున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు మంత్రివర్గంలో ప్రాతినిథ్యం లేకపోవడం.. ఇప్పటికే జిల్లా అభివృద్ధి కుంటుపడిన నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం మంత్రివర్గ విస్తరణ తీరును రాజకీయ పరిశీలకులు తప్పుబడుతున్నారు. ఈ పరిణామాలన్నీ రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి ఎదురయ్యే గడ్డుకాలాన్ని సూచిస్తున్నాయని అంటున్నారు. రాష్ట్ర మంత్రివర్గం విస్తరణతో జిల్లా కాంగ్రెస్లో.. ముఖ్యంగా బోధన్ కాంగ్రెస్ వర్గాల్లో ఏర్పడిన ప్రకంపనలు ఎటువంటి పరిణామాలకు దారితీస్తుందోనన్న చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతున్నది..మంత్రి పదవి ఇవ్వకపోతే జిల్లాలో కాంగ్రెస్ భూస్థాపితమేసుదర్శన్రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ జిల్లాలో భూస్థాపితం అయ్యే ప్రమాదముందంటూ బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీ అధిష్టానానికి హెచ్చరికలు పంపడం ఆ పార్టీలో ఏర్పడిన కల్లోలానికి అద్దం పడుతుంది. సోమవారం హైదరాబాద్కు వెళ్లి పార్టీ పదవులు, నామినేటేడ్ పదవులకు రాజీనామాలు చేసిన వారు బహిరంగంగానే ఈ హెచ్చరికలు చేశారు. వచ్చే స్థానిక ఎన్నికల్లోగా మంత్రిగా సుదర్శన్రెడ్డికి అవకాశం ఇవ్వాలని, లేకపోతే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం అవుతందన్న భయాందోళలను వ్యక్తంచేశారు.హైదరాబాద్లోని పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్కు ఇదే విషయాన్ని ఫోన్చేసి అల్టిమేటం ఇచ్చారు. రాజీనామాలు చేసిన ప్రముఖుల్లో కాంగ్రెస్ బోధన్ నియోజకవర్గంలోని మండలాల అధ్యక్షులు బి.గంగాశంకర్, పాషా మొయినుద్దీన్, మోబిన్ఖాన్, శ్రీనివాస్గౌడ్, డి.నాగేశ్వర్రావు, మందర్న రవి, పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.నరేందర్రెడ్డి, ఏఎంసీ చైర్మన్ చీలం శంకర్, బోధన్ శివాలయం చైర్మన్ హరికాంత్చారి, పార్టీ నాయకులు తూము శరత్రెడ్డి, అల్లె రమేశ్, చిన్నా, అశోక్ తదితరులు ఉన్నారు.

## ఖాకీలకు భయపడి ఊళ్లల్లోకి రాని రైతులు



**గద్వాల, జూన్ 9 :** పచ్చని పొలాలను నాశనం చేసే ఇథనాలు ఫ్యాక్టరీ మాకొద్దని ఆందోళన చేసిన ఘటనలో బడుగు, బక్కచిక్కిన రైతులే సమిధలయ్యారు. పచ్చని పల్లెల్లో చిచ్చుపెట్టే ఈ ఫ్యాక్టరిని ఎట్టిపరిస్థితుల్లో రానివ్వమని దాని జీవోలు రద్దు చేయించే వరకు పోరాడుతామని చెప్పిన పాలకులు అడ్రస్ లేకుండా పోయారు. ఇథనాలు ఫ్యాక్టరికీ వ్యతిరేకంగా శాంతియుత రిలే నిరాహార దీక్షలు చేపట్టిన రైతుల వద్దకు అధికార, ప్రతి పక్ష నాయకులు వచ్చి తీయని మాటలు చెప్పి దీక్షలు విరమింప చేసిన నాయకులు, ఫ్యాక్టరీ పనులు కంపెనీ యాజమాన్యం ప్రారంభించే సమయంలో దానిని నిలువరించే ప్రయత్నం చేయలేదు.ప్రజా ప్రతినిధులను నమ్ముకున్న గ్రామస్తులు వారు పట్టించుకోకపోవడంతో విధి లేని పరిస్థితిలో పోరుబాట పట్టాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఫ్యాక్టరీ వద్దని ఆందోళన చేసిన 40మంది బక్కరైతులపై కక్ష కట్టి ఖాకీలు 17సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. 12మందిని జైలుకు పంపి ఫ్యాక్టరీ జోలికి వస్తే మిగితా వారికి ఇదే గతి పడుతుందనే హెచ్చరికలు జారీ చేస్తున్నారు పోలీసులు. అయినా ప్రాణాలు పణంగా పెట్టి ఫ్యాక్టరీ నిర్మాణం అడ్డుకుంటామని ఊరంతా ఏకమై కంపెనీ యాజమాన్యం పనులు చేయకుండా అడ్డుకున్నది. అడ్డుకున్న వారిని అరెస్ట్ చేసి నేటికి ఐదు రోజులు కావస్తున్నా వారిగురించి పట్టించుకునే నాథుడే లేకపోవడంతో ప్రజా ప్రతినిధుల తీరుపై గ్రామస్తులు ఆగ్రహాన్ని వ్యక్తం చేసున్నారు.తమ గోడు వెల్లబోసుకున్నా పట్టించుకునేవారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆందోళనలో పాల్గొనని వారిపై కేసులునాకు వ్యతిరేకంగా మాట్లాడుతారా నాకు వ్యతిరేకంగా మాట్లాడితే ఎటువంటి పరిస్థితులు ఎదుర్కొంటారో చూడండి అని ఆ మాజీ ఎమ్మెల్యే బడుగు రైతులు, యువకులపై ఖాకీలతో కేసులు నమోదు చేయించి తమ ప్రతాపం చూయించడంతోపాటు ఆందోళనలో లేని వారిపై కూడా కేసులు నమోదు చేయడంలో కీలకపాత్ర పోషించారు. అందుకు ఆగ్రహించిన పెద్దధన్వాడ గ్రామస్తులు సోమవారం కలెక్టర్ సంతోష్ను కలిసి ఆందోళనలో లేని వారిపై రాజోళి ఎస్సై కేసులు నమోదు చేశాడని విచారణ జరిపి వారిపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు.రాజోళి ఎస్సై ఓ మాజీ ప్రజాప్రతినిధి మాటలు విని పత్రిక ఎడిటర్, అసిస్టెంట్ జైలర్, టీచర్పై కేసులు నమోదు చేయడాన్ని గ్రామస్తులు తప్పు బడుతున్నారు. ఆందోళన జరిగిన సమయంలో వారు అక్కడ లేకపోవడం మాజీ ఎమ్మెల్యే కక్ష పూరితంగా వారిపై కేసులు నమోదు చేయించినట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఆందోళనలో లేని వారిపై కేసులు నమోదు చేయడం వారు మానవహక్కుల సంఘాన్ని ఆశ్రయించడంతో ప్రస్తుతం పోలీసులకు ఏమి చేయాలో తోచడం లేదు..పోలీసులకు భయపడి గ్రామాల్లోకి రాని రైతులుప్రస్తుతం గ్రామాల్లో వ్యవసాయ పనులు ఊపందుకున్నాయి. ఏరువాక వస్తున్న ఈ తరుణంలో రైతులు విత్తనాలు విత్తు కోవడానికి సిద్ధమవుతున్నారు. ఈ తరుణంలో ఆందోళనలో పాల్గొన్న రైతులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. గ్రామాల్లో వ్యవసాయ పనులు చేసుకోవడానికి వస్తే పోలీసులు ఎక్కడ అరెస్ట్ చేస్తారోనని భయపడి రైతులు గ్రామాల్లోకి రాకుండా ఉంటున్నారు. ఒక వేళ వస్తే అరెస్ట్ చేస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని అటువంటి సమయంలో తాము విత్తనాలు విత్తుకోవడానికి ఆలస్యమవుతుందని భావించి రైతులు భయంతో గ్రామాల్లోకి రావడం లేదు. దీంతో పాటు ఇథనాలు ఫ్యాక్టరికీ వ్యతిరేకంగా పోరాడిన గ్రామాల చుట్టూ పోలీస్ అధికారులు నిఘా ఉంచడంతో రైతులు గ్రామాల్లోకి రావడం లేదు. ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేసి అరెస్టులు ఇంతటితో ఆపాలని పెద్దధన్వాడ గ్రామస్తులతోపాటు ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నారు.ఎస్సైపై చర్యలు తీసుకోవాలిరాజోళి ఎస్సై ఆందోళనలో పాల్గొనని రైతులు, యువకులు, ఉద్యోగులపై తప్పుడు కేసులు నమోదు చేశాడని విచారణ జరిపి తప్పుడు కేసులు నమోదు చేసిన రాజోళి ఎస్సైపై శాఖ పరమైన చర్యలు తీసుకొని అక్కడి నుంచి అతనిని బదిలీ చేయాలని సోమవారం పెద్దధన్వాడ గ్రామస్తులతో పాటు అఖిల పక్షం నాయకులు కలెక్టర్కు వినతిపత్రం అంద జేశారు. ఆందోళనతో సంబంధం లేని జనంసాక్షి ఎడిటర్ ముజిబూర్ రెహమాన్, నాగర్కర్నూల్ సబ్జైలర్ నాగరాజు, ప్రభుత్వ ఉద్యోగి కేఎంఎస్ శ్రావణ్కుమార్తోపాటు తన చెల్లిని తీసుకరావడానికి వెళ్తున్న మనోహర్, తన బిడ్డకు కల్యాణ లక్ష్మికోసం బోనఫైడ్ తేవడానికి వెళ్తున్న లక్ష్మన్న, గాయాలు తగిలిన మహిళను దవాఖాన తీసుకెళ్తున్న నర్సింహులు, భరత్కుమార్, సూర్యప్రకాశ్ ఇలా చాలా మంది ఆందోళనలో పాల్గొనని వారిపై మాజీ ఎమ్మెల్యే ప్రోద్భలంతో ఎస్సై తప్పుడు కేసులు నమోదు చేశారని వారు కలెక్టర్కు ఫిర్యాదు చేశారు.

స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై కూడా 17సెక్షన్ల కింద కేసులు నమోదు చేయలేదు.. కాని ఇప్పుడు ఆందోళనలో పాల్గొన్న వారిపై ఇన్ని కేసులు పోలీసులు నమోదు చేయడం రాజకీయ ప్రోద్భలమే అని గ్రామస్తులు, అఖిల పక్షం నాయకులు ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామంలో ఫ్యాక్టరీ యాజమాన్యం యుద్ధ వాతావరణం కల్పించేలా రాత్రికి రాత్రే ఫ్యాక్టరీ పనులు చేపట్టడానికి పూనుకోవడంతో ప్రజలు ఆందోళన చెంది ఫ్యాక్టరీకి సంబంధించి ఆస్తులు ధ్వంసం చేశారు..తప్పా ప్రజలు ఉద్దేశ్యపూర్వకంగా చేయలేదని వారు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలను రెచ్చ గొట్టడంలో ఎస్సై ప్రధాన పాత్ర పోషించాడని వారు కలెక్టర్కు చెప్పారు.ఫ్యాక్టరీ మాకు అవసరం లేదుప్రస్తుతం మా పొలాల్లో మంచి పంటలు పండుతున్నాయి. పంటలు పండే పొలాల వద్ద ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే దాని వల్ల మా పంటలు నాశనమయ్యే అవకాశం ఉంది.

పంటలు పండకపోతే మేము ఎలా బతకాలి, బంగారు పంటలు పండే పొలాలను వదిలి ఇతర ప్రాంతాలకు వలసలు పోవాలా. 12గ్రామాల ప్రజలు ఫ్యాక్టరి వద్దంటే ఒక్కరి కోసం అధికారులు, పోలీసులు ఎందుకు ఆరాట పడుతున్నారు. ప్రాణాలు పోయినా సరే ఫ్యాక్టరీ నిర్మాణం అడ్డుకుంటాం.నాకొడుకు ప్రమేయం లేదుఇథనాల్ ఫ్యాక్టరీ వద్దని ప్రజలు, రైతులు చేసిన ఆందోళనలో నా కొడుకు పాల్గొనలేదు. అయినా ఓ ప్రజాప్రతినిధి ఆదేశంతో రాజోళి ఎస్సై నాకొడుకుపై తప్పుడు కేసు నమోదు చేశాడు. పోలీసులు కక్ష్యసాధి ంపు చర్యలు మానుకోవాలి.

## బస్సులు పెంచమంటే బస్‌పాస్ ధరలు పెంచేశారు

**వికారాబాద్-నవభూమి** :తాంబూలం ఇచ్చేశాం తన్నుకు చావండి అన్న చందంగా ఆర్టీసీ అధికారుల తీరు ఉంది. వాస్తవ పరిస్థితులు, క్షేత్రస్థాయిలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న కష్టాలను అర్థం చేసుకోకుండా బస్‌పాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచేశారు. ఏకంగా 24 శాతం నుంచి 50 శాతం వరకు పెంచుతూ సామాన్య ప్రయాణికులపై కాంగ్రెస్ ప్రభుత్వం భారం వేసింది. రద్దీ అధికంగా ఉంటుందని ప్రయాణికులకు ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశంతో బస్‌పాస్ ధరలు పెంచుతున్నట్టు ఆర్టీసీ ప్రకటించింది. రద్దీ అధికంగా ఉంటే బస్సుల సంఖ్య పెంచాల్సింది పోయి ధరలు పెంచి మరో బస్సులో కూడా ప్రయాణించొచ్చని ఆర్టీసీ చిలకపలుకులు పలకడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాస్‌లను నమ్ముకొని విద్యాసంస్థలు, కార్యాలయాలకు చేరుకుంటున్న వారిని నట్టేట ముంచేలా బస్‌పాస్‌లపై 24 నుంచి 50 శాతం వరకు ధరలు పెంచింది. గ్రేటర్‌లో సుమారు 3.12 లక్షల బస్‌పాస్‌లున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, టూరిస్టులు, రోజువారీ ప్రయాణికులు ఆర్టీసీ బస్ పాస్‌లను తీసుకుంటారు. నెలవారీ, త్రైమాసిక పాస్‌లను పొందుతారు. ధరలను పెంచడంపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బస్సు ప్రయాణాన్ని ప్రియం చేయడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.బస్సుల సంఖ్య పెంచండని..!గ్రేటర్‌లో జనాభా కోటి మించింది. ఈ పరిస్థితిలో వారి రాకపోకలకు నగరంలో కనీసం 7వేల బస్సులు సమకూర్చాల్సిన అవసరం ఉందని ఇప్పటికే రవాణా రంగ నిపుణులు నివేదికలు ఇచ్చారు.

## డబుల్ బెడ్‌రూం ఇళ్లు కేటాయించిన వారికివ్వాలని ర్యాలీ ధర్నా






**మిర్యాలగూడ నవభూమి జూన్ 10:–** మిర్యాలగూడలో పట్టణంలో ఈరోజు గత ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు డ్రా పద్ధతిలో ఎన్నిక చేసినటువంటి లబ్ధిదారులకు ఎంపిక చేసి నేటికీ 2 సంవత్సరాలు గడుస్తున్న ఇళ్లను అప్పగించలేదు. డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ వారు కలగజేసుకుని ప్రభుత్వ అధికారులతో మాట్లాడి ఇళ్లను ఇవాలని హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్న ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ మాధవచారి, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులు మాధవి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మిర్జా, యూత్ జిల్లా ఉపాధ్యక్షులు నజీర్, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు బుర్హాన్ ఖాన్ 200 మంది లబ్ధిదారులు మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పి క్యాంపు గ్రౌండ్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ కి వినతి పత్రాలను సమర్పించి డ్రాలో పేర్లు వెళ్లిన లబ్ధిదారులకు 90 శాతం పూర్తయ్యి మిర్యాలగూడ పట్టణంలో ఉన్న 2 బెడ్ రూమ్ ఇళ్లను ఇందిరమ్మ పథకం కిందనైన వారికి కేటాయించాలని హ్యూమన్ రైట్ ప్రొటెక్షన్ వెల్ఫేర్ అవేర్నెస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ మాధవచారి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి నివేదికను పంపి కచ్చితంగా లబ్ధిదారుల డబల్ బెడ్ రూమ్ ఇంటికలను నిజం చేసేంతవరకు లబ్ధిదారుల వెంట ఉండి పోరాడుతామన్నారు.

## 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



**జనగామ నవభూమి ప్రతినిది జూన్10** :జిల్లా పట్టణంలో నాలగవ తరగతి ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎంపికను మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కేంద్ర సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఎన్నుకోవడంజరిగిందనిఎన్నికలఅధికారి,. జిల్లఅధ్యక్షులు టీ.శ్రీధర్ తెలిపారు. ఈసందర్భ గాఆయనమాట్లాడుతూ, పట్టణ అధ్యక్షులుగాసిరి. బొమ్మల. సుధాకర్( కార్మికశాఖసబార్డి నేటర్)ఉపాధ్యక్షుగానంఫీం. కొమురయ్యనబార్డినేటర్(బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్)కార్యదర్శిగాదుప్పటి. జ్యోతి (వైద్య ఆరోగ్యశాఖస బార్డినేటర్,)కార్యనిర్వహకకార్యదర్శిగా దినేష్(రిజిస్ట్రేషన్కార్యాలయ సబార్డినేటర్) )కోశాధికారిగా ,ఏ.సునీత (ట్రెజరీ కార్యాలయ సభార్డి నేటర్)ప్రధానకార్యదర్శిగానక్క. . రవి(డిఎస్పిడిఓ,కార్యాలయ సబార్డినేటర్)కార్యవర్గ సభ్యులుగా,చింతల.శ్రీనివాస్ (రోడ్డు భవనాల శాఖ సబార్డినేటర్)మారబోయినకోటయ్య( హౌసింగ్ డిపార్ట్ మెంట్ సబార్డినేటర్) ధరవాత్ శాంత (ఉపాధి కల్పన శాఖ,సభార్డి నేటర్) భాసిపాక రేణుకా (డిఎస్పిడివోసభార్డినేటర్)శివగారి. కనకయ్య (ఎస్సీబాలుర హాస్టల్ సబార్డినేటర్ జనగామ) వి.రవి (డిటీవో కార్యాలయసబార్డినేటర్)లు ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో కేంద్ర సంఘం నాయకులు లునావత్ దాస్య నాయక్,పి.శ్రీనివాస్,శేఖర్ ముస్తఫా లు పాల్గొన్నారు.

## సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువుల పంపిణీ

**రామగిరి, జూన్ 10 నవభూమి న్యూస్:**ఆర్జీ త్రి ఏరియా లోనీ ఓసిపీ టు లో పనిచేస్తున్న సారం చంద్రశేఖర్ పుట్టిన రోజు సందర్భంగా నిత్యవసర సరుకులు మంగళవారం పంపిణీ చేయడం జరిగింది.ఆదివారం పేటకు చెందిన రాజ్ కుమార్ కాంట్రాక్ట్ కార్మికునిగా పనిచేస్తున్నాడు. వారిది నిరుపేద కుటుంబం రాజ్ కుమార్ తల్లితండ్రులు ఇటీవలే శ్రస్త చికిత్స జరిగి పని చేయడానికి కష్టంగా మారింది.అందరి బాధ్యత రాజ్ కుమార్ చూసుకోవడం ఆర్థికంగా ఇబ్బంది ఉన్న విషయాన్ని సింగరేణి యువ బలగం సభ్యుల దృష్టికీ తీసుకురాగా ఈరోజు సారం చంద్రశేఖర్ పుట్టిన రోజు సందర్భంగా గని మేనేజర్ కె.వి. రామరావు గారి చేతుల మీదుగా నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనంతరం గని మేనేజర్ కె.వి. రామారావు మాట్లాడుతూ సింగరేణి యువ బలగం చేస్తున్న కార్యక్రమాలు చాలా గొప్పవి అని తెలుపుతూ, చేసేది చిన్న సహాయం అయినప్పటికీ పేద కుటుంబానికి చాలా పెద్ద సహాయంగా ఉపయోగపడుతుంది. సింగరేణి ఉద్యోగులు ఉత్పత్తి సాధనలోనే కాదు సహాయం చేయడంలో ముందు ఉంటారని నిరూపించిన సింగరేణి యువ బలగం సభ్యులకు మరియు పుట్టిన రోజు సందర్భంగా సహాయం చేసిన చంద్రశేఖర్ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి భానుప్రసాద్, ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి,మైన్ సేఫ్టీ అధికారి ఆసిఫ్, సంక్షేమ అధికారులు ప్రీతి,కళ్యాణ్, జీఎం కమిటీ సభ్యులు రామారావు మరియు సింగరేణి యువ బలగం సభ్యులు బుడిగే క్రాంతి,మేకల మారుతి యాదవ్, పాశం శ్రీనివాస్ రెడ్డి ,మంద సురేష్,అంబటి చిరంజీవి, అత్తే బాబు జోసెఫ్,గండి శ్రీనివాస్, వీరగోని సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9
హైదరాబాద్
బుధవారం
11,జూన్,2025



# అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు

**కామారెడ్డి-నవభూమి:**జాతీయ రహదారులతోపాటు కామారెడ్డి, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో చోరీలకు పాల్పడిన అంతర్‌జిల్లా దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు కామారెడ్డి అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చోరీలకు పాల్పడుతున్న నాందేడ్‌కు చెందిన నాందేవ్ అలియాస్ రాంకిషన్ బోస్లే, రాందాస్, కర్ణాటకకు చెందిన క్రిష్ణ బాబు షిండే అలియాస్ క్రిష్ణకుమార్ షిండే, నాందేడ్‌కు చెందిన రాథోడ్ అజిత్ రమేశ్ అలియాస్ అజయ్, నాందేడ్‌కు చెందిన రిసీవర్ గజానంద్ రామారావును అరెస్టు చేసినట్లు తెలిపారు.మరొక వ్యక్తి భాస్కర్ చౌహాన్ అలియాస్ భాస్కర్ దాదా రావు చౌహాన్ పరారీలో ఉన్నాడని త్వరలోనే పట్టుకుంటామని అన్నా రు. ఈ దొంగల ముఠా సభ్యులు రహదారులపై ఆగి ఉన్న వాహనదారులను లక్ష్యం చేసుకొని వారిపై మారణాయుధాలతో దాడి చేసి దారి దోపిడీకి పాల్పడుతుంటారని తెలిపారు. అలాగే రహదారులకు సమీపంలో ఉన్న తాళం వేసి ఇండ్లల్లో చోరీ చేస్తుంటారని అన్నారు. ఈ ముఠా సభ్యులను పట్టుకోవడానికి రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సోమవారం మొండిసడక్ చౌరస్తా వద్ద గాంధారి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా, ముగ్గురు వ్యక్తులు రెండు ద్విచక్ర వాహనాలపై బాన్సువాడ నుంచి గాంధారి వైపు వస్తుండడాన్ని గమనించి వారిని పట్టుకొన్నట్లు తెలిపారు. విచారించగా నలుగురు సభ్యులు ఒక ముఠాగా ఏర్పడి నేరాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నారని తెలిపారు.

## యోగ టీచర్ల సంఘటిత శక్తితోనే విజయం






**తెలంగాణ-నవభూమి:**లాల్ బహదూర్ స్టేడియంలో ఈనెల 20వ తారీఖున జరిగేటువంటి 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను విజయవంతం చేయడానికి తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ మరియు మరికొన్ని ఆధ్యాత్మిక సంస్థలు జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ సభ్యులందరూ అమీర్పేటలో ఉన్నటువంటి బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రతిరోజు సమావేశమై ముందస్తు నిర్వహించే కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కావలసిన సన్నాహాలు చేస్తూ కమిటీలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఒక్కొక్క విభాగానికి కొందరిని తీసుకొని ఆయా విభాగానికి సంబంధించిన బాధ్యతలు వారికి అప్పగించడం సమర్థవంతంగా విజయవంతంగా కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని అహర్నిశలు ప్రయత్నిస్తూ ఉన్నారు. వివిధ జిల్లాల నుంచి తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాల్గొంటున్నారు. ప్రత్యేకంగా మహిళా విభాగం వారు క్రియాశీలక పాత్రను పోషించనున్నారు. తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ జనరల్ సెక్రెటరీ సత్య రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యులందరూ రోజు జరిగే మీటింగ్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పతంజలి స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నందనం కృపాకర్, ఇండియన్ యోగ ఫెడరేషన్ ప్రెసిడెంట్ బ్రిజ్ భూషణ్ పురోహిత్, తెలంగాణ యోగ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎస్ రవికుమార్, తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ చీప్ కోఆర్డినేటర్ విశ్వ వైస్ ప్రెసిడెంట్ అనంతలక్ష్మి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గౌతం, నవీన్, ప్రమీల, తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ క్రియాశీలక బృందం మహాదేవి ,శ్రీనివాస్ , నవజీవన్ వి. రామారావు, విజయ, శంకర్, సూర్యప్రకాష్, శ్రీలత, వినోద్, అనిల్, రాజ్ కుమార్ సునీత, నర్సింగరావు, అంజనీదేవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు కుటుంబాన్ని పరామర్శించిన సీసీఐ ప్రతినిధులు

**ఓదార్పుతో పాటు మానసిక సహాయంపై చర్చ డా.హరిబాబు**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**ఇటీవల తీవ్ర విషాదంలోకి వెళ్లిన ప్రముఖ సామాజికవేత్త, సీనియర్ జర్నలిస్టు డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు కుటుంబాన్ని షాద్నగర్‌లోని వారి నివాసంలో పరామర్శించారు కన్స్యూమర్ కాన్ఫిడరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ప్రతినిధులు. ఈ పరామర్శలో జాతీయ ఉపాధ్యక్షుడు చదలవాడ హరిబాబు, రాష్ట్ర అధ్యక్షుడు మామిడి భీమిరెడ్డి, ఇతర రాష్ట్ర బృంద సభ్యులు పాల్గొన్నారు. డాక్టర్ వెంకన్నబాబు చిన్న కుమారుడు డాక్టర్ మహర్షి బలవన్మరణం జరుపుకున్న ఈ విషాద సమయంలో, ఆయన భార్య డాక్టర్ రజిత, తల్లి సారిక, చిన్నారులు మ్యాంగో, మ్యాగీలను ఓదార్చిన సీసీఐ ప్రతినిధులు మానవతా విలువలకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచారు.ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ హరిబాబు మాట్లాడుతూ,"ఒక కుటుంబం ఇలాంటి విషాదం ఎదుర్కొన్నప్పుడు, సంఘం చేయాల్సిన పెద్ద పని ం వారికి ధైర్యాన్ని నూరిపోసేలా అండగా ఉండడం. మేము కేవలం పరామర్శకులు కాదు, మానవతా స్ఫూర్తిని చాటే బాధ్యతగల పౌరులం. డాక్టర్ మహర్షి మన మధ్య ఉండకపోవచ్చు కానీ వారి కుటుంబానికి సంఘీభావం తెలపడం, మానసికంగా సహకరించడం మన బాధ్యత."ఈ పరామర్శ కార్యక్రమంలో కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ దిడ్డి గోపాల్ నారాయణ, తెలంగాణ సీసీఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ సుప్రభా హత్వార్ కార్యదర్శి ప్రవీణ్, సహాయ కార్యదర్శి నరసింహారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎంసీ మెంబర్ జ్యోతి, మండల కన్వీనర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. సీసీఐ బృందం కుటుంబ సభ్యులతో కలిసి భవిష్యత్‌కు అవసరమైన మానసిక పరిరక్షణ, పిల్లల చదువు, కుటుంబ సంక్షేమంపై చర్చించారు. "ఇది మానవతా%అ% విలువలకు పరీక్షాకాలం. అందరం ఒక్కటిగా ఉండాలి, ఇలాంటి కుటుంబాలకు అండగా నిలవాలి" అని నేతలు పేర్కొన్నారు.

## వాసవి క్లబ్, లయన్స్ క్లబ్ వనిత డైమండ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ నేత్రదాన దినోత్సవం ర్యాలీ




**మిర్యాలగూడ నవభూమి జూన్ 10:-**అంతర్జాతీయ నేత్ర దాన దినోత్సవం సందర్భంగా మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని రైతు బజార్ డైమండ్ బేకరీ ప్రాంగణం వద్ద నేత్రదాన ర్యాలీ నిర్వహించారు. నేత్ర దానం గురించి అవగాహన కల్పించారు.మిర్యాలగూడ పట్టణానికి చెందిన చుండూరు పూర్ణచందర్ మృతి చెందడంతో, మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామానికి చెందిన జోజి మరణించగా వారి నేత్రాలను సేకరించి డైమండ్ నేత్రనిధికి అందజేసారు. ఈ కార్యక్రమంలో డైమండ్ నేత్ర నిధి అధ్యక్షులు మాశెట్టి శ్రీనివాస్ డైమండ్, గీత దంపతులు వాసవి క్లబ్ ఐపీసీ మిట్టపల్లి విజయభాస్కరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్, రీజియన్ సెక్రటరీ రేపాల వేదశ్రీ, డిస్టిక్ కో ఆర్డినేటర్ పారేపల్లి మాధవి, జెడ్.సి. గట్టు వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ జస్టిస్ అడ్వకేట్స్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, కపుల్స్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, వనిత యూత్ వాసవాంబ ప్రెసిడెంట్ సామా హర్షిణి, జస్టిస్ అడ్వకేట్స్ మాజీ ప్రెసిడెంట్ మాశెట్టి దివ్యశ్రీ, వనిత డైమండ్ పిపిస్టిలు మాశెట్టి గీత, సుజాత, స్వప్న, మంగతాయి పాల్గొన్నారు.

# కుచించుకుపోతున్న ఆట స్థలం




**కల్వకుర్తి-నవభూమి :** కల్వకుర్తి పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్‌కు చేసిన శంకుస్థాపన వివాదాలకు కేంద్ర బిందువుగా మారింది. పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యార్థుల విద్యాభ్యాసానికి అటంకం కలగడమే కాకుండా, విద్యార్థులకు ఆటస్థలం కుచించుకుపోతుందని విద్యాభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తామని ప్రభుత్వాలు చెబుతూ.. మరో పక్క పాఠశాల ఆవరణలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడమేమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఓపెన్ జిమ్ ఏర్పాటు వల్ల అతి ప్రాచీన చరిత్ర కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల చరిత్ర క్రమక్రమంగా కనుమరుగయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని విద్యాభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గొప్ప చరిత్ర కలిగిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలకల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చాలా గొప్ప చరిత్ర ఉంది. దేశానికి స్వాతంత్రం రాక ముందే ఈ భవనాన్ని నిర్మించారు. ఈ భవనంలో ఉదయం పాఠశాల, మధ్యాహ్నం జూనియర్ కళాశాల కొనసాగింది. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పింది. కాలక్రమేనా పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంలో ఇదే మైదానంలో పాఠశాల, కళాశాలకు వేర్వేరు భవనాలు నిర్మించారు. ఇప్పుడు ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల వేర్వేరు భవనాల్లో కొనసాగుతున్నాయి. రెండింటిని విభజిస్తూ గోడను కూడా ఏర్పాటు చేశారు. దీంతో ఉన్నత పాఠశాలకు మైదానం కుచించుకుపోయింది. ఉన్న స్థలంలోనే విద్యార్థులు క్రీడలు ఆడుతున్నారు.ఉన్నత పాఠశాల మైదానంలో శంకు స్థాపనఈనెల 5వ తేదీన ఉన్నత పాఠశాల మైదానంలో రూ.10లక్షల అంచనా వ్యయంతో నిరించనున్న ఓపెన్ జిమ్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అప్పుడు కళాశాలకు చెందిన హెచ్ఎం, అధ్యాపకులు జిమ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకించారు. విద్యార్థులు విద్యాభ్యాసానికి. క్రీడలకు ఆటంకం కలుగుతుందని, జిమ్ ఏర్పాటు వల్ల పాఠశాలలోని మౌలిక వసతులు నాశనమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పాఠశాలకు రక్షణ లేకపోవడం వల్ల మూత్రశాలలను పాడుచేస్తున్నారని, పరిసరాలను అపరిశుభ్రంగా మారుస్తున్నారని, ఇక్కడ జిమ్ ఏర్పాటు చేస్తే పాఠశాల ఉనికికే ప్రమాదం సంభవిస్తుందని చెప్పినా పట్టించుకోకుండా జిమ్ ఏర్పాటుకు శంకుస్థాపన చేశారని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సమితి సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.డీఈవో నుంచి మౌఖిక అనుమతులు..ప్రభుత్వ పాఠశాలల్లో చిన్న చెట్టును తీసివేయాలన్నా..పాత సామాన్లు తొలగించాలన్నా..చివరకు శిథిలమైన భవనాన్ని కూల్చివేయాలన్న ఆ శాఖ ఉన్నతాధికారులు అనుమతి తప్పనిసరి. ఆలాంటిది పాఠశాల ఆవరణలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడంపై ఆశ్చర్యం వ్యక్తమవుతుంది. ఇదే విషయాన్ని ఎంఈవో శంకర్ నాయక్‌ను అడిగితే సెలవులో ఉన్నానని ఈ విషయం గురించి తెలియదని సమాధానం ఇచ్చారు. మున్సిపల్ కమిషనర్‌కు అడిగితే డీఈవో మౌఖికంగా అనుమతి ఇచ్చారని చెప్పారు. జిమ్ ఏర్పాటు చేసుకోవచ్చని డీఈవో నుంచి ఏదైన ప్రొసిడింగ్ ఉందా అని అడిగితే అలాంటిదేమి లేదని కమిషనర్ సమాధానం ఇచ్చారు.ఒకటి రెండు చోట్ల తప్పా..కల్వకుర్తి పట్టణంలో 10 వరకు ఓపెన్ జిమ్‌లు ఉన్నాయి. ఇందులో రెండు మూడు తప్పా మిగిలిన జిమ్‌లు పెద్దగా ఉపయోగంలో లేవు. వీటికి నిర్వహణ లోపించడం వల్ల ఆదరణ కరువైంది. ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న జిమ్‌లకు మౌలిక వసతులు కల్పించి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురాకుండా కొత్తగా అది ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఏర్పాటు చేయడమేమిటని పట్టణ వాసులు ప్రశ్నిస్తున్నారు. జిమ్‌ల ఏర్పాటు కాంట్రాక్టర్‌కు ఉపయోగం తప్పా..మరేమి ఉండదని పట్టణవాసులు పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిమ్ ఏర్పాటును ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# వానకాలం వచ్చినా పూర్తికాని కొనుగోళ్లు



**మెదక్-నవభూమి :**వానకాలం వచ్చినా మెదక్ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లు ఇంకా పూర్తికాలేదు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో 498 సెంటర్ల ద్వారా 3.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం కాగా, 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించారు. ఇంకా 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉంది. మొత్తం రూ.648.90 కోట్లకు రైతులకు ఇప్పటి వరకు రూ.600 కోట్లు మాత్రమే చెల్లించారు. మిగతా రూ.47.30 కోట్లు బాకీ పడ్డారు. 14,290 మంది రైతుల నుంచి 59,934 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం సేకరించారు. ఇందుకు రూ.29.97 కోట్లు బోనస్ చెల్లించారు.ఈ యాసంగి సీజన్‌లో మెదక్ జిల్లాలో ధాన్యం సేకరణకు 498 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందులో 418 కేంద్రాల ద్వారా 2,49,213 మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యాన్ని సేకరించగా, 80 కేంద్రాల ద్వారా 59,934 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మొత్తం రూ.717 కోట్ల విలువైన ధాన్యా న్ని సేకరించగా, రైతులకు రూ. 600 కోట్లు చెల్లించారు. సన్నధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 చొప్పున 14,290 మంది రైతులకు రూ.29.97 కోట్ల బోనస్ చెల్లించారు.ఇప్పటి వరకు అన్ని కేంద్రాల్లో సేకరణ ముగియగా, 75,371మంది రైతులు తమ ధాన్యాన్ని విక్రయించారు. ఈ సీజన్‌లో మేలో కురిసిన అకాల వర్షాలకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొన్ని మండలాల్లోని సెంటర్ల వద్ద ధాన్యం మొలకలు వచ్చాయి. దీంతో రైతులు చేసేదేమీలేక ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వడ్లను ఆరబెట్టి తూకం వేశారు. కేంద్రాల వద్ద అధికారులు కనీసం టార్పాలిన్లు అందుబాటులో ఉంచక పోవడం రైతులు తిప్పలు పడ్డారు.వానకాలం సీజన్ ప్రారంభంఓ వైపు వర్షాలు కురుస్తున్నాయి. జూన్ నెల ప్రారంభంలోనే రైతులు దుక్కులు దున్ని తుకాలు పోస్తుంటారు. ఈసారి ముందుగానే రుతు పవనాలు రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దీంతో విత్తనాలను కొనుగోలు చేసి దుక్కులు సిద్ధం చేస్తున్నారు. మెదక్ జిల్లాలోని కొన్ని మండలాల్లో ఇప్పటికే విత్తనాలను విత్తారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం ఏర్పడడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలో మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాల్సి ఉంది. అంతేకాదు రూ.47.30 కోట్ల డబ్బులు రైతులకు చెల్లించాల్సి ఉంటుంది.వేగంగా ధాన్యం సేకరించాంమెదక్ జిల్లాలో ఈ యాసంగి సీజన్‌లో 3.18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇప్పటి వరకు 3.10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించాం. అకాల వర్షాల వల్ల ధాన్యం సేకరణలో కొంత ఇబ్బందు లు ఎదురయ్యాయి. అయినా కొనుగోళ్లు వేగంగా పూర్తిచేస్తున్నాం. ఇప్పటికే రూ. 600 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశాం. మరో రూ.47.30 కోట్లు రావాల్సి ఉంది.

# నిధుల మంజూరు వివక్ష



**వికారాబాద్-నవభూమి :** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మన ఊరు-మన బడి కార్యక్రమం కింద పూర్తైన పనులకు సంబంధించి చెల్లింపులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి ఏడాదిన్నర పూర్తైనప్పటికీ సర్కారు బడులను బాగు చేసేందుకు ఖర్చు చేసిన పైసలను కాంట్రాక్టర్లకు ఇంకా విడుదల చేయలేదు. గత ఏడాదిన్నరగా కలెక్టర్‌కు ప్రతి సోమవారం ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేస్తున్నప్పటికీ ఇప్పటికీ పెండింగ్‌లో ఉన్న బిల్లులకు నిధులకు మోక్షం లభించలేదు. సర్కారు కేవలం కొడంగల్ నియోజకవర్గంపైనే ప్రేమ చూపిస్తూ వేల కోట్ల నిధులను విడుదల చేస్తూ జిల్లాలోని మిగతా వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాలకు మొండిచెయ్యి చూపిస్తున్నది.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు అమల్లోకి తీసుకువచ్చిన మన ఊరు-మన బడిలో పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపుల్లో ప్రస్తు సర్కారు వివక్ష చూపిస్తుండడంతో వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మూడు నెలల క్రితం కొడంగల్ నియోజకవర్గంలో బిల్లులు విడుదల చేసిన ప్రభుత్వం.. వారికే అమ్మ ఆదర్శ పాఠశాల పనుల కాంట్రాక్టను కూడా అప్పగించింది. మరోవైపు వికారాబాద్, తాండూరు, పరిగి నియోజకవర్గాల్లో పనులు చేసిన కాంట్రాక్టర్లు తమ భార్య పుస్తెలతాడు అమ్మి ప్రభుత్వ స్కూళ్లలో పనులు చేశామని కొందరు, చేసిన అప్పులకు మిత్తీలు కట్టలేకపోతున్నామని మరికొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం మరోసారి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలంటూ కలెక్టర్‌కు కాంట్రాక్టర్లు వినతిపత్రం అందజేశారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా..మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పన పనులు పూర్తైనా బిల్లులు రాకపోవడంతో వాటి కోసం కాంట్రాక్టర్లు గతేడాదిన్నరగా ఎదురుచూస్తున్నారు.

# విలేకరిని వేధిస్తున్న అటవీశాఖ అధికారులు

**నేరేడుచర్ల-నవభూమి :** నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఇంజమూరి బ్రహ్మం నవభూమి తెలుగు దినపత్రికకు విలేకరిగా పని చేస్తున్నారు. అంతేకాదు చాలా ఏళ్లుగా కలప వ్యాపారం చేస్తున్నారు. అయితే ఇటీవల మామిడి కలప లోడు తీసుకు వస్తుండగా చిలుకూరు వద్ద లారీని ఆపి సీజ్ చేశారు. దీనికి 40వేల రూపాయల జరిమానా విధించారు.అయితే ఆన్‌లైన్‌లో దాదాపు లక్షన్నర రూపాయలు తమ తమ ఖాతాల్లో వేసుకున్నారు. తీసుకున్న మొత్తానికి రశీదు ఇవ్వాలని కోరినా ఇవ్వబోమని, ఎవరికి ఫిర్యాదు చేసుకుంటావో చేసుకోమ్మని బెదిరించారని బ్రహ్మం వాపోయాడు. దీనిపై అటవీశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని ఆయన వాపోయాడు. డబ్బులు ఆన్‌లైన్‌లో చెల్లించినట్లు ఆధారాలున్నప్పటికీ అ వినీతికి పాల్పడినట్లుగా తేలినా చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. అలాగే హుజూర్‌నగర్ అటవీ ప్రాంతంలో కొన్ని టేకుచెట్ల నరికివేతపై అటవీశాఖ అనుమతి తీసుకొని మే 19న కర్రను కోసి నేరేడుచర్లలో ఉన్న శ్రీ లక్ష్మీ టింబర్ అండ్ సామిల్‌లో భద్రపరిచినా నేరేడుచర్ల డివిజన్ అటవీశాఖ అధికారి అయిన గోవర్ధన్ కక్షపూరితంగా వ్యవహరిస్తూ కర్రను తీసుకు వెళ్లవద్దంటూ ఆంక్షలు విధిస్తున్నారని బ్రహ్మం వాపోయాడు.దీనిపై నలగొండ యాదాద్రి సర్కిల్ అటవీశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేకుండా పోయిందని, కావాలని తనను వేధిస్తున్నారని బ్రహ్మం వాపోయాడు. తనకు న్యాయం చేయాలని ఆయన ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశాడు.

## దివ్యాంగులకు బీజేపీ గొప్ప సేవా కార్యక్రమం డీకే అరుణ ప్రోత్సాహంతో పరికరాల పంపిణీ

**డీకే అరుణ ఆధ్వర్యంలో దివ్యాంగుల కోసం అవయవ పరికరాల శిబిరం ఘన విజయం: అందే బాబాయ్యా**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**ప్రత్యేక అవసరాలు ఉన్న దివ్యాంగుల కోసం భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన అవయవ/చలన పరికరాల పంపిణీ కార్యక్రమం షాద్‌నగర్ పట్టణంలో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం కేంద్ర మంత్రి శ్రీమతి డీకే అరుణ ప్రోత్సాహంతో, కేంద్ర ప్రభుత్వ సంస్థ సహకారంతో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య మాట్లాడుతూ."సేవే మన బీజేపీ సిద్ధాంతం. ప్రత్యేక అవసరాలు ఉన్నవారి కోసం కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాల్ని గ్రామస్తుల దాకా తీసుకెళ్లడం బాధ్యతన్నారు. డీకే అరుణ మార్గదర్శనంలో సంస్థ సహకారంతో చాలామందికి అవయవాలు, చలన పరికరాలు అందడం ఎంతో ఆనందంగా ఉంది. ఇలాంటివి నియమితంగా నిర్వహిస్తాం," అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ "ఈ దేశంలో ప్రతి ఒక్క దివ్యాంగుడికి గౌరవంతో జీవించాలన్నదే మోదీ లక్ష్యమన్నారు. ఆ దిశగా మన నాయకురాలు డీకే అరుణ చేస్తున్న సేవలు ప్రత్యేకంగా గుర్తించాలన్నారు. షాద్‌నగర్‌లో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇంకా ఎక్కువ జరగాలన్నదే మా ప్రయత్నం," అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎంకనోళ్ల వెంకటేష్, ప్రశాంత్, వంశీకృష్ణ, కురుమయ్య, రాజు, నర్సింలు పిట్టల సురేష్ మహేందర్ రెడ్డి లక్ష్మీ కాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను ఇవ్వండి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం కన్వీనర్ శ్రీను నాయక్**



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :**షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని నీరు పేదలకు ఇల్లు లేని పేదలకు ఇంద్రమ్మ ఇల్లు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు షాద్నగర్ నియోజకవర్గం కన్వీనర్ శీను నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో తెలిపారు షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని అనేక గ్రామాల్లో ఇల్లు ఉన్నవారికి ఇంద్రమ్మ ఇండ్లను ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా కట్టుకుంటారని అధికారులను ఆయన ప్రశ్నించారు ఇల్లు లేని వారికే ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే కట్టుకుంటారు తప్ప ఇల్లు ఉన్నవాళ్ళకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి కట్టుకోండి అంటే ఎలా సాధ్యమని ఆయన పంచాయతీరాజ్ అధికారులను ప్రశ్నించారు గ్రామాలలో నిజమైన లబ్ధిదారులు పూరిగుడిసెలో ఉన్నవారు ఇల్లు కూలడానికి ఉన్న వారికి ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన అన్నారు ప్రజలు ప్రతిరోజు ఆఫీసులో చుట్టూ తిరిగితే లిస్టులో మా పేరు లేదు నాకు ఇల్లు ఇప్పించండి అని అనేకమంది ప్రజలు తిరుగుతున్న రెండవ లిస్టులో మూడవ లిస్టులో మీ పేరు వస్తుందని కాలయాపన అధికారులు చేస్తున్నారని ఆయన విమర్శించారు ఇప్పటికైనా అధికారులు అధికార పార్టీ నాయకులు లబ్ధిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని మరియు ఇల్లు లేని వారికి ప్రభుత్వమే ఇంటి జాగా ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిచో ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో కొత్తగా వృద్ధాప్య పెన్షన్లు.. ఒంటరి మహిళ పెన్షన్స్ మరియు కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## యువత రాజకీయంగా రాణించాలి

**రమేష్ నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి**



**బాలానగర్-నవభూమి :** యువత రాజకీయంలో రాణించి ప్రజలకు సేవ చేయాలని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రివర్యులు డాక్టర్ లక్ష్మారెడ్డి అభిప్రాయపడ్డారు. బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులురమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పుట్టినరోజున మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వి. రమేష్ నాయక్ ను మాజీ మంత్రివర్యులు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి అభినందించారు. మంగళవారం బాలనగర్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి రమేష్ నాయక్ కు శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలాయకుంట తండాలో గ్రామస్తులు, యువకుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాలు నాయక్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పలువురు ప్రముఖులు హాజరైనారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు పేర్కొన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి రమేష్ నాయక్ ధన్యవాదములు తెలిపారు.

